ఎస్సీ, ఎస్టీ, బీసీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇదివరకే ఇల్లు మంజూరై ఆర్థిక ఇబ్బందులతో అర్ధంతరంగా నిలిపేసిన వారికి కూటమి ప్రభుత్వం చేయూత ఇస్తోంది. ఇందులో భాగంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు ప్రకటించింది. దీంతో ఇప్పటి వరకు మందకొడిగా సాగిన నిర్మాణాలు పుంజుకుంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆయా పథకాలు, ఆయా యూనిట్ల విలువతో సంబంధం లేకుండా అదనపు సొమ్మును ఇవ్వనున్నారు.



కడపలో చెన్నయ్ షాపింగ్‌మాల్ ప్రారంభం

- హాజరైన హీరోయిన్ కీర్తి సురేశ్
- అభిమానుల సందడి


కడప కల్చరల్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కడప ఆర్టీసీ బస్టాండు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 28వ చెన్నయ్ షాపింగ్‌మాల్‌ను సోమవారం ప్రారంభించారు. చెన్నయ్ షాపింగ్‌మాల్‌కు బ్రాండ్ అంబాసిడర్ అయిన సినీ నటి కీర్తిసురేశ్ ఈ కార్యక్రమానికి హాజరై మాల్ ప్రారంభించిన అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షాపులో కలియతిరిగి అక్కడున్న వస్త్రాలు పరిశీలించారు. షాపింగ్‌మాల్ బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీ మీదకు వచ్చి "హాయ్ కడప.. ఐ లవ్యూ కడప" అంటూ ప్రజలకు విష్ చేశారు. ఆమెను చూడడానికి పెద్ద సంఖ్యలో వచ్చిన అభిమానులు కేరింతలు కొట్టారు. కొంతమంది అభిమానులు డ్యాన్స్ చేయాలని కోరడంతో ఆమె స్టేజీపై డ్యాన్స్ చేసి అలరించారు. కాగా కీర్తిసురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున అక్కడికి రావడంతో పోలీసులు ముందస్తు జాగ్రత్తగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చెన్నయ్ షాపింగ్ మాల్ చైర్మన్ మర్రి జనార్ధనరెడ్డి, వైస్‌చైర్మన్ మర్రి వెంకటరెడ్డి, యాజమాన్య ప్రతినిధులు సీఈవో జమునారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెన్నయ్ షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న సినీ నటి కీర్తి సురేశ్, క్రిష్ణారావు, చిత్రంలో మర్రి వెంకటరెడ్డి, శశిధర్‌రెడ్డి దంపతులు

పేదింటికి అండ

- ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు
- యూనిట్ విలువతో పాటు ఇది అదనం
- గతంలోని ఎన్టీఆర్, ఇందిరమ్మ గృహాలకూ ఇది వర్తింపు
- జిల్లాలో 19,755 మంది జగనన్న లబ్ధిదారులు
- పూర్తయిన ఇళ్లు మినహా అన్నింటికీ అమలు
- నిర్మాణం ప్రారంభానికి అడ్వాన్సుగా జమ



మదనపల్లె మండలం పోతబోలు లేఅవుట్

మదనపల్లె, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ కాలంలో జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, రాజంపేట రెవెన్యూ డివిజన్లలోని 30 మండలాలు, మూడు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీకి కలిపి మొత్తం 75 వేల గృహాలను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో సగం వరకు పూర్తి కాగా, మిగిలిన సగంలో వివిధ దశల్లో ఉండగా, పాతిక భాగం నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. పునాది, గోడలు, లింటల్, శ్లాబు దశలో ఆగినా, ఈ స్టేజీలు పూర్తయినా..(పూర్తికాని వాటికే) అదనపు సొమ్ము మంజూరు చేస్తోంది. ఇందులో ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు ప్రకటించింది. బీఎల్ నుంచి స్లాబ్ వరకు వివిధ దశల్లో ఉన్న ఇంటిని అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఈ అదనపు డబ్బు ఉపయోగపడనుంది. అది కూడా గతంలో మాదిరిగా నిర్మాణం పూర్తయ్యాక బిల్లు పెట్టే పద్ధతిలో కాకుండా అప్‌గ్రేడ్ అయ్యే స్టేజికి ముందస్తుగా ఆయా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. ఈ డబ్బును గృహ నిర్మాణానికే ఖర్చు చేసేలా ఇతర అవసరాలకు వాడుకోకుండా ఉండేలా క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణ శాఖ, వార్డు, గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోనున్నారు. ఈ అదనపు డబ్బుపై మదనపల్లె, తంబళ్లపల్లె గృహ నిర్మాణ శాఖ ఈఈ కె.రమేష్‌రెడ్డి, డీఈ వై.వెంకటరెడ్డి, ఏఈలు దీన్‌దయాల్‌రాజు, ఈశ్వర్‌రెడ్డిలు లేఅవుట్లలో లబ్ధిదారులకు వివరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం పేదలు నిర్మించుకునే గృహానికి కేవలం రూ.1.80 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. జగనన్న లేఅవుట్ల పేరుతో స్థలాలను కొండలు, గుట్టలు, రాళ్లు, వాగులు, వంకల్లో కేటాయించింది. వీటన్నింటి కంటే ఊరికి దూరంగా స్థలాలు కేటాయించడంతో సగం మంది నిర్మాణాల ప్రస్తావనే ఎత్తలేదు. దీంతో పల్లె, పట్టణం అని తేడా లేకుండా ఎక్కడ చూసినా జగనన్న లేఅవుట్లలో ఇళ్లు పునాదులు, మొండిగోడలకే పరిమితమయ్యాయి. వీటిని పూర్తి చేసే క్రమంలో కూటమి ప్రభుత్వం ఓ అడుగు ముందుకేసింది. ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణాలకు దూరంగా ఉన్న లబ్ధిదారులను తిరిగి ముందుకు తెచ్చి, వాటిని పూర్తి చేయడానికి చేయూతనిస్తోంది.



మదనపల్లె మండలం వలసపల్లెలో గృహ నిర్మాణ శాఖ లేఅవుట్

2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులపై కక్ష కట్టింది. ఇందులో భాగంగా అప్పటికే ఉన్న యూనిట్ విలువ రూ.2.50 లక్షలను రూ.1.80 లక్షలకు తగ్గించేసింది. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు, వివిధ కారణాలతో తర్వాత నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు కనీసం బిల్లులు కూడా ఇవ్వకుండా ఆపేసింది. కానీ కూటమి ప్రభుత్వం వారి తరహాలో కాకుండా ప్రభుత్వం ఏదైనా, పథకం ఇంకేదైనా..పేదలను ఇబ్బందులకు గురి చేయకూడదని భావించింది. అందుకే జగనన్న ఇళ్లతో పాటు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2005-06లో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథక లబ్ధిదారులకు కూడా అవకాశం కల్పించింది. అప్పటి యూనిట్ విలువతో సంబంధం లేకుండా స్టేజీని బట్టి ఎస్సీ, బీసీ, ఎస్టీలకు అదనపు సొమ్ములో చోటు కల్పించింది.

2014-19 టీడీపీ ప్రభుత్వం పట్టణాల్లో అమలు చేసిన బీఎల్‌సీకి, 2025-26లో చేపట్టనున్న పథకానికీ యూనిట్ విలువతో సంబంధం లేకుండా అదనపు సాయాన్ని అమలు చేయనున్నారు.

కూటమి ప్రభుత్వం తాజాగా జగనన్న లబ్ధిదారులకు ప్రకటించిన పథకంలో జిల్లాలో 19,755 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు లబ్ధి చేకూరనున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇందులో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో 7,377 మందికి, రాయచోటి డివిజన్‌లో 8,268 మందికి, రాజంపేట డివిజన్‌లో 4,110 మందికి లబ్ధి చేకూరనుంది. అలాగే పాత పథకాలైన ఇందిరమ్మ, ఎన్టీఆర్ పథకాలతో కలిపి మొత్తం 30 వేల వరకు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇక గృహనిర్మాణాలు వేగవంతం కానున్నట్లు ఆ శాఖాధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గృహాల నిర్మాణాలకు అదనపు ఆర్థికసాయం

- ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- కలెక్టర్ చామకూరి శ్రీధర్



రాయచోటి (కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 2019-24 మధ్యకాలంలో గృహాలు మంజూరై ఇంకా వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేయడానికి అదనంగా ఆర్థికసాయం అందించనుందని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు గృహ నిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన ఉత్తర్వులు సోమవారం జిల్లాకు అందాయని చెప్పారు.

స్వర్ణాంధ్ర-2047 విజన్ సహకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్న గృహ లబ్ధిదారులైన ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అదనంగా ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 20లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు.

ఈ మేరకు లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ శివయ్యను కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఏవైనా సందేహాలు ఉంటే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మొబైల్ 7093931084 నెంబర్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చునన్నారు.

సంఘమిత్ర చేతివాటం

- రూ.10 లక్షలకు పైగా స్వాహా

నిమ్మనపల్లి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మహిళా సమాఖ్యలో సంఘమిత్ర చేతివాటం ప్రదర్శించి రూ.10 లక్షలకు పైగా స్వాహా చేసింది. స్థానిక మహిళా సమాఖ్యకు చెందిన ఏపీఎం మురళి వివరాల మేరకు... మండలంలోని అగ్రహారం పంచాయతీ నవోదయం గ్రామ సమాఖ్యలో సంఘమిత్రగా పనిచేసిన శారద చిన్న సంఘాల నుంచి నిధులు దుర్వినియోగం చేశారని సంఘాల గ్రూపు సభ్యులు ఫిర్యాదు చేయడంతో నవోదయం సమాఖ్యలో 29 సంఘాలు ఉండగా 15 సంఘాలలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీల్లో ఇప్పటివరకు రూ.10 లక్షలకు పైగా స్వాహా చేసినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. సంఘాల సభ్యులు సకాలంలో డబ్బు చెల్లించినా ఆ డబ్బు బ్యాంకులో కట్టలేదని, దాదాపు నాలుగు నెలలుగా తనిఖీలు చేపట్టగా అవినీతి బయటపడడంతో సంఘమిత్ర శారద రూ.2 లక్షలు తిరిగి చెల్లించిందని తెలిపారు.

మొత్తం 29 మహిళా సంఘాలలో విచారణ చేపడితే అధిక మొత్తంలో నిధులు దుర్వినియోగం బయటపడే అవకాశం ఉందని తెలిపారు. సంఘమిత్ర శారదను వారం రోజుల క్రితం విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. అనంతరం ఏపీఎం మురళి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఎస్ఐ కోర్టు పనిమీద వెళ్లారని మంగళవారం ఉదయం వస్తే ఫిర్యాదు తీసుకుంటామని పోలీసులు చెప్పారని ఆయన తెలిపారు.

మాస్ కాపీయింగ్‌కు అడ్డుకట్ట

- విధుల నుంచి ఇన్విజిలేటర్ తొలగింపు

కలికిరి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కలికిరి జూనియర్ కాలేజీలోని ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కమిటీ సభ్యులు సోమవారం పరిశీలించి మాస్ కాపీయింగ్‌కు అడ్డుకట్ట వేశారు. ఈ కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. శనివారం వరకు ఈ కేంద్రంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు నిర్ధారించుకున్న అనంతరం అక్కడ ఇన్విజిలేటర్‌గా పనిచేస్తున్న ఉన్నత పాఠశాలకు చెందిన ఒకేషనల్ ఉపాధ్యాయుడు రెడ్డెప్పను విధుల నుంచి తొలగించినట్లు కమిటీ సభ్యుడు అమరేంద్ర తెలిపారు.

అంతేకాకుండా స్థానిక ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులెవరినీ ఇన్విజిలేషన్ విధులకు నియమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్ బాలాజీకి సూచించారు. మాస్ కాపీయింగ్ ఆరోపణలు పునరావృత్తమైతే కఠిన చర్యలు తప్పవని అమరేంద్ర హెచ్చరించారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 4వ తేదీ జరిగిన పార్వేట ఉత్సవంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ డిమాండ్ చేశారు. రాయచోటి కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్రస్వామి ఉత్సవంలో మహిళలు, చిన్నపిల్లలపై దాడికి పాల్పడిన వారిపై కేసులు పెట్టడంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించే తీరు సరిగ్గా లేదని ఆరోపించారు. గతంలో కూడా రాయచోటిలో అయ్యప్పస్వామి యాత్రికులపై ఓ వర్గం వారు దాడి చేసి ఇబ్బందులకు గురిచేస్తే పోలీసులు నామమాత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారే తప్ప వారిపైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమన్నారు. కేసులు పెట్టి జైలు లో పెట్టిన భక్తులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దేవతల ఊరేగింపులపై ఎటువంటి ఆంక్షలు లేకుండా గౌరవప్రదంగా పండుగలు, ఉత్సవాలు జరుప కునే ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు ర మేశ్‌నాయుడు, బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు పోకల ప్రభాకర్, శ్రీనివాస్ రాజు, నిర్మల్‌కుమా ర్, రేపల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియచేస్తున్న బీజేపీ నాయకులు

రంజాన్ వేళలు



	ఇఫ్తార్ (మంగళవారం సాయంత్రం)	సెహరీ (బుధవారం ఉదయం)
రాయచోటి	6.29	5.05
మదనపల్లె	6.31	5.12
రాజంపేట	6.27	5.13
పీలేరు	6.29	5.04



మామిడి చెట్టుకు వచ్చిన పూత



పూత రాలిపోతోంది..

రైల్వేకోడూరు నియోజకవర్గంలో మామిడి తోటలు విస్తారంగా సాగులో ఉన్నాయి. ఈ ఏడాది మామిడిపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఎందుకంటే గత ఏడాది డిసెంబరులో రావాల్సిన పూతలు జనవరి నెలాఖరికి వచ్చాయి. లేటుగా వచ్చినా లేటెస్టుగా అన్నట్లు.. పూత విరబూసింది.. దీంతో దిగుబడి పెరుగుతుందని రైతులు ఆశించారు. ఆ ఆనందం పదిరోజులు కూడా నిలవక ముందే కళ్ల ముందే వచ్చిన పూత వచ్చినట్టే రాలిపోతోంటే రైతులు అయోమయ స్థితిలో పడ్డారు.

- కొన్ని తోటల్లో ఇప్పటికీ పూతలు రాని వైనం
- ఆందోళనలో మామిడి రైతులు

రైల్వేకోడూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాదిలో వాతావరణ పరిస్థితులు రైతులకు పెద్దగా అనుకూలించలేదు. గత ఏడాది డిసెంబరులో రావాల్సిన పూతలు జనవరి నెలాఖరికి వచ్చాయి. ఆలస్యంగానైనా పూత విరగబూసింది. దీంతో దిగుబడి పెరుగుతుందని రైతులు ఆశపడ్డారు. కానీ వచ్చిన పూతలు వచ్చినట్టు రాలిపోతోంటే ఆందోళన చెందుతున్నారు. పూత రాలిపోయి కాడలు కనిపిస్తుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు లాభాలు చేకూర్చే విధంగా లేవని వాపోతున్నారు. ఎకరాకు ఇప్పటికే దున్నకాలు, కూలీలు, మందులు తదితర వాటికి సుమారుగా రైతులు రూ. 50 వేలు ఖర్చు పెట్టారు. ఒక్క కాడకు పూతంతా పోను పది పిందెలు నిలిస్తే ఆ పిందెలు కూడా పాలిపోయిన రంగులో రాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కొన్ని తోటల్లో జీవన ఎరువుల వాడకం చేసినా పెద్ద ఫలితాలు రావడం లేదని రైతులు చెబుతున్నారు. మామిడి సేద్యంలో లాభాల కంటే ఎక్కువగా నష్టాలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుమాణి, తోతాపూరి, నీలం, రసాలు, కాలేపాడు, రెడ్డిపసందు, నీలిగోవా, బేనీషా, మాల్గోవా, నూనెపసందు, పునాసా, పులిహోరా, అల్లీపసందు, నాటు కాయలు, అతిమధురం, స్వర్ణజంహీర్, ఖాదర్, మల్లికా, పోలూరా తదితర రకాలను రైతులు ఇక్కడ పండిస్తున్నారు. ఈ ఏడాది మొత్తం మీద 15 శాతం దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. అదే కాకుండా పూతలు ఆలస్యంగా వచ్చినందు వల్ల ఇతర ప్రాంతాలైన విజయవాడ, చిత్తూరు, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో ముందుగానే పూతలు వచ్చి కాయలు ఒక్క నెలలో కోతకు వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. రైల్వేకోడూరు ప్రాంతంలో వచ్చే కాయలకు డిమాండ్ పెరగ వచ్చునని వ్యాపారాలు బేరాజు వేసుకుంటున్నారు. రైల్వేకోడూరు ప్రాంతంలో మామిడి డిమాండ్ ఉన్నప్పటికి ఎక్కువగా కాయలకు మంగు ఏర్పడుతోంది. దీంతో కొంత మేరకు ధరలు తగ్గుతున్నాయి. మంగు రాకుండా ఉండాలంటే వేప నూనె పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచిస్తున్నారు. రుమాణి, పునాసా తదితర మామిడి రకాలు గత ఏడాది లో రెండు సార్లు కాపు నిచ్చాయి. దీంతో కాపుకాసిన రైతులకు మంచి లాభాలు వచ్చాయి. నీరు, ఎరువులు, మందులు తదితర వాటిని పద్ధతి ప్రకారం చేస్తే దిగుబడులు వస్తాయని ఉద్యాన శాఖ అధికారులు అంటున్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు కూడా పూత రాలిపోవడం జరుగుతోందని రైతులు అంటున్నారు. వీటి అన్నింటికి కారణం వాతావరణంలో మార్పులే కారణం అని రైతులు భావిస్తున్నారు.



ఇప్పటి వరకు మామిడి చెట్లకు రాని పూత

వచ్చిన పూత అంతా మాడిపోయి పది పిందెలు మిగిలిన దృశ్యం

మామిడిపై ఆశలు సన్నగిల్లుతున్నాయి..



మామిడిపై రాను, రాను ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రతి ఏటా కొమ్మలు కత్తిరింపులు, ఎరువులు, నీరు, కూలీలు, దున్నకాలు తదితర వాటికి ఎకరాకు ఖర్చు రూ. 40 నుంచి రూ. 50 పెట్టాల్సి వస్తోంది. పెట్టుబడి ఎక్కువైంది. రాబడి తగ్గింది. వచ్చిన పూత నిలవడం లేదు. పూతంతా కళ్ల ముందే రాలిపోతోంది. మామిడి లేకుండా వేరే పైర్లు పెట్టుకుంటే మంచి ఆదాయం వస్తుంది.

- మలిశెట్టి మాధవయ్య, వెంకటరాచపల్లె

విరబూసిన మామిడి

వీరబల్లి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): వీరబల్లి బేనీషాకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. వీరబల్లి బేనీషా బెంగుళూరు, మహారాష్ట్ర, చెన్నై, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతుంది. మండలంలో మొత్తం 5040 ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ఈ ఏడాది ఎక్కడ చూసినా పూత కనబడుతోంది. అక్కడక్కడా పిందెలు కనపడుతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మందుల పిచికారి తగ్గించాలి..



పూత పిందెగా మారడానికి తోటల్లో తేనెటీగలు, ఈగలు ఉండాలి. అవి ఉండాలంటే రసాయనిక మందుల పిచికారి తగ్గించాలి. రెండు రోజులకు నీరందించాలి. పూత పిందెగా మారాలంటే మల్టీకే 10గ్రాములు ఒక గ్రాము ఒక లీటర్ నీటిని కలిపి పిచికారీ చేయాలి. మ్యాంగో స్పెషల్ ఐదు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అదేవిధంగా ప్లానోఫిక్స్ అనే హార్మోన్‌ను 0.25 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

- వనిత, ఉద్యానశాఖ అధికారి



వీరబల్లిలో విరబూసిన మామిడి పూత

పూత ఫుల్.. పిందె నిల్..



సింగనమల వద్ద మెండుగా కనిపిస్తున్న మామిడి పూత

పెనగలూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మామిడి రైతులను పూత ఊరించి ఉసూరుమనిపించింది. పూత ఫుల్‌గా వచ్చినా పిందెలు మాత్రం మచ్చుకైనా కనిపించలేదు. వాతావరణంలో మార్పులు, అధిక సేంద్రియ ఎరువుల వల్ల కూడా పిందెలు రాకుండా పూత రాలిపోతోందని పలువురు పేర్కొంటున్నారు.



చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

- 20 తులాల బంగారు, సోనీ కెమెరా స్వాధీనం
- ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, మార్చి10(ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లలో పగటిపూట చోరీలు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. సోమ వారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రైల్వేకోడూరు పట్టణంలోని ఓ ఇంట్లో 2024 అక్టోబరు నెల 8 న మధ్యాహ్నం ఓ చోరీ జరిగింది. ఈ కేసుకు సంబంధించి రైల్వే కోడూరు పోలీసులతో కలసి రాయచోటి సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తిరుపతి పట్టణంలోని ఓ ఇంట్లో నిందితుడు ఉన్నాడన్న సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించి, అంబేడ్కర్ కాలనీ, ఆటోనగర్‌కు చెందిన కచ్చిలేటి రమేశ్ కుమారుడు వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకొని, రూ.17 లక్షల విలువ చేసే 200 గ్రాములు బంగారు నగలతో పాటు ఒక సోనీ ఏ-7 కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉన్న నిందితుడు వెంకటేశ్వర్లుకు 35(3) బీఎన్ఎస్ఎస్ యాక్ట్ కింద నోటీసు ఇచ్చామన్నారు. ఇతను ఒక హత్య, హత్యాయత్నంతో పాటు 19 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడని తెలిపారు. నిందితుడి అరెస్టుకు కృషి చేసిన రాజంపేట ఏఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డే, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, రైల్వేకోడూరు సీఐ హేమ సుందర్, సీసీఎస్ సిబ్బంది రామకృష్ణారెడ్డి, నవీన్‌తోపాటు కోడూరు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

జీడితోట దగ్ధం

పెద్దతిప్పసముద్రం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఎండుగడ్డికి ఆకతాయిలు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి జీడితోట అగ్నికి ఆహుతైంది. బాధితుడు సుబ్రమణ్యం అందించిన సమాచారం మేరకు పెద్దతిప్పసముద్రం శివారులోని అంజనేయస్వామి ఆలయానికి సమీపంలోని బీడు భూముల్లో ఉన్న ఎండుగడ్డికి సోమవారం మధ్యాహ్నం ఆకతాయిలు నిప్పంటించారు. ఆ మంటలు పక్కనే ఉన్న జీడి తోటకు వ్యాపించడంతో అందులోని కాపుకొచ్చిన జీడి మొక్కలతోపాటు, మామిడి మొక్కలు, డ్రిప్ పైపులు కాలి బూడిదయ్యాయి. దీంతో సుమారు రూ.50 వేల ఆస్తి అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు తెలిపాడు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెఅర్బన్, మార్చి 10(ఆంధ్ర జ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు టూటౌన్ సీఐ రామచంద్ర తెలిపారు. మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె, గజ్జల కుంటకు చెందిన ఎస్ రాజు (35) స్థానిక టమోటా మండీలో దినసరి కూలీగా పని చేస్తుంటాడు. పదేళ్ల క్రితం భార్యను వదిలేసి, గజ్జల కుంటకు చెందిన మహిళతో సహజీవనం చేస్తున్నాడు. ఆదివారం రాత్రి గొడవ పడి కొట్టడంతో ఆమె పుట్టినింటికి వెళ్లిపోయింది. కాగా, సోమవారం ఉదయం ఎంతకూ తలుపు తీయకపోవడంతో స్థానికులు కిటికీలోంచి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించాడు. వారు అందించిన సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన మదనపల్లె మండలం, అంకిశెట్టిపల్లె పంచాయతీలో చోటు చేసుకుంది. తాలుకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం కుటుంబ కలహాలతో మదనపనల్లె మండలం, అంకిశెట్టిపల్లె గ్రామం, రామాపురంకు చెందిన శ్రీనివాసులు కుమారుడు నాగేష్(25) పురుగుల మందు తాగి ఆకస్మారక స్థితిలో పడిఉండడంతో స్థానికులు గుర్తించి వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. . తాలూకా సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


లైంగిక దాడి కేసులో ఇద్దరు అరెస్టు

మదనపల్లె అర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): లైంగిక దాడి కేసులో సోమవారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. నిమ్మనపల్లె మండలం, తవళం పంచాయతీ, నారాయనివారిపల్లె- నల్లంవారిపల్లెకు మధ్య నారాయణరెడ్డికి చెం దిన వ్యవసాయ బావి వద్ద గత నెల 27న పాలు పోసి ఇంటికి వెళు తున్న ఓ మహిళను నల్లవారిపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు సురేంద్ర(33),రమణ కుమారుడు నాగేంద్ర (23) అడ్డగించి లైంగికదాడి చేయడంతో పాటు, ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. ఈనెల 7న ఆమె ఫిర్యాదు చేయడంతో ఆదివారం నిమ్మన పల్లె మండలం, దిగువపల్లె పంచాయతీ, నిమ్మనపల్లె, మదనపల్లె మెయిన్‌రోడ్డులో హిందూస్తాన్ పెట్రోలియం వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ల్యాబ్‌ల తనిఖీ

మదనపల్లె అర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం అమరావతి డిప్యూటీ డైరెక్టర్ ఏటీ రామనాథరావు మైక్రోబయాలజీ ల్యాబ్, పీపీ యూనిట్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ పరీక్షలను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి జ్వరం కేసును రక్త పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ హితైషి, షమీమ్, జానకీరామ్, సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లా ఖాన్ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని త్యాగరాజవీధి ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, సబ్ యూనిట్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు అందించారు.

లారీని ఢీకొన్న ప్రైవేటు స్కూలు బస్సు



కారు చీకటిలో విద్యార్థులు

పుల్లంపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : ముందు వెళుతున్న లారీని ఓ ప్రైవేటు స్కూలుకు చెందిన బస్సు ఢీకొంది. వివరాల్లోకి వెళితే రైల్వేకోడూరుకు చెందిన ఓ ప్రైవేటు స్కూల్ బస్సు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు 60 మందికి పైగా విద్యార్థులతో సోమవారం ఉదయం కడపకు వెళ్లింది. గేమ్స్ ముగిసిన అనంతరం రాత్రి 8 గంటల సమయంలో రైల్వే కోడూరుకు వెళుతుండగా పుల్లంగేరు బ్రిడ్జిపై ముందు వెళుతున్న లారీ అకస్మాత్తుగా స్పీడు తగ్గించడంతో వెనుకనున్న స్కూలు వ్యాను ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసు కున్న స్థానికులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థు లను బ్రిడ్జిపై నుంచి పక్కకు తీసుకువచ్చారు. బస్సును కూడా తప్పించారు.

రాయచోటి అల్లర్లపై అసెంబ్లీలో చర్చ

- హిందువులపై కేసులు అక్రమం
- బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి

రాయచోటి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా పేరుగాంచిన వీరభద్రస్వామి పార్వేట సందర్భంగా గత మంగళవారం జరిగిన అల్లర్లపై సోమవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. కర్నూలు జిల్లా అదోని బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఈ అంశంపై సభలో మాట్లాడుతూ 1300 సంవత్సరాల చరిత్ర ఉన్న వీరభద్రస్వామి పార్వేట యాత్ర భక్తుల ఆనందోత్సాహాల మధ్య జరుగుతుంది. ఈ యాత్ర రాయచోటిలోని ఠాణా సర్కిల్‌లోకి రాగానే అక్కడ ఉన్న మసీదులో నుంచి కొందరు అల్లరిమూకలు దాడి చేశాయి. వెంటనే అక్కడే ఉన్న పోలీసులు లాఠీచార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. ఊరేగింపులో ఉన్న భక్తుల మీద కూడా లాఠీచార్జ్ చేసి కేసులు పెట్టారు. అల్లరి మూకలు మీద కేవలం గొడవలు చేశారని కేసులు పెట్టారు. హిందూ భక్తుల మీద మాత్రం హత్యాయత్నం చేశారంటూ కేసులు నమోదు చేశారు. అర్బన్ పోలీసుస్టేషన్ ఎస్ఐ నరసింహారెడ్డి ఊరేగింపులో ఉన్న హిందూ భక్తులు జైశ్రీరామ్ అని నినాదాలు చేసినట్లు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో జైశ్రీరామ్ అనడానికి పోలీసుల అనుమతి కావాలా? హోంమంత్రి సమాధానం చెప్పాలి. ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీలకు చెందిన యువకులు పోలీసులు చెప్పినా వినకుండా రెచ్చగొట్టారు అని ఎస్ఐ చెప్పారని, అసలు ఎస్ఐకి ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ అంటే అర్థం తెలుసా.? ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ అంటే దేశం కోసం.. జాతి కోసం, ప్రజల కోసం నిరంతరం నిబద్ధతతో నిరంతరం పనిచేసే దేశ భక్త జాతీయవాద సంస్థలు. వీటి పట్ల చులకనగా ఎఫ్ఐఆర్‌లో పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాము. దేశ సరిహద్దులో సైనికులు ఉన్నట్లే.. దేశంలో ప్రతి గ్రామంలో ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ కార్యకర్తలు ఉంటారు. వీళ్లను ఇంత చులకనగా చూడడం సరైంది కాదు. అల్లరి మూకల నుంచి హిందూ భక్తులను కాపాడలేని పోలీసులు.. తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరెవరినో సంతృప్తి పర్చడానికి మహిళల మీద.. భక్తుల మీద దాడి చేశారు. ఎవరిని బుజ్జగించడానికి హిందువులపైన కఠిన కేసులు పెడుతున్నారు. ఇటువంటి సంఘటనల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే అవకాశం ఉంది. ఎవరి నాయకత్వంలో అల్లరి మూకలు చెలరేగి పోతున్నాయో విచారించాలి. అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ఇటువంటి సంఘటనలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించాలి అని ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు.

బాల్య వివాహం కేసులో ఆరుగురు అరెస్ట్



బాల్య వివాహం కేసు నిందితులను చూపుతున్న ఏఎస్పీ మనోజ్ హెగ్డే

రాజంపేట టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికను వివాహం చేసుకున్న యువకుడు బాలరాజు సురేంద్ర రాజుతో పాటు మరో వ్యక్తిని, నలుగురు మహిళలను అరెస్ట్ చేసినట్లు అడిషనల్ ఎస్పీ మనోజ్ హెగ్డే తెలియజేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెనగలూరు మండలం ఈటమాపురం గ్రామానికి చెందిన బాలరాజు సురేంద్రరాజు ఓ మైనర్ బాలిక ను వివాహం చేసుకున్నట్లు ఫిర్యాదు అందడంతో ఐసీడీఎస్ విశాలాక్షి విచారణ చేయగా అతను వివాహం చేసుకున్న యువతి మైనర్ అని, ఆమె ఇప్పుడు ఆమె 8 నెలల గర్భిణి అని తెలిపారు. దీంతో బాల్యవివాహాల నిరోధక చట్టం కింద వారిని రూరల్ సీఐ రమణ, పెనగలూరు ఎస్ఐ బి.రవిప్రకాష్‌రెడ్డి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. బాల్య వివాహాల చట్టం కింద పెళ్లి చేసిన వ్యక్తి, చేసుకున్న వ్యక్తి, పూజారి, పాల్గొన్న ప్రతిఒక్కరు శిక్షార్హులని తెలిపారు.

తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి



సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు

రాజంపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : రాయచోటి వీరభద్రస్వామి ఉత్సవం సందర్భంగా జరిగిన సంఘటనలో తప్పుడు కేసులు పెట్టిన ఎస్ఐ, సీఐలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులునాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు తదితరులు సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి సంఘటనలో నిజా నిజాలు గ్రహించకుండా ఎటువంటి తప్పు చేయని వారిపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. పవిత్ర ఉత్సవాన్ని మరో వర్గంవారు అడ్డుకోవడం తగదన్నారు. అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయకుండా దేవుడి కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడం తగదన్నారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పెంచలరెడ్డి, పెంచల్‌రాజు, నాగేశ్వరరావు, ఆదినారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బూర్లపల్లె వాసి దుర్మరణం




రవితేజ (ఫైల్ ఫొటో)

పెద్దతిప్పసముద్రం మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం హోసకోట సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బూర్లపల్లెకు చెందిన ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎం. సుధాకర్ కుమారుడు రవితేజ (25) బెంగళూరులో ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు ఆదివారం తన స్నేహితులతో కలిసి కారులో గ్రామానికి వచ్చాడు. సోమవారం వేకువజామున కారులో బెంగళూరుకు బయలుదేరి వెళుతుండగా హోసకోట సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొంది. ర ఈ ప్రమాదంలో రవితేజ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. స్నేహితుల్లో ఒక్కరికి గాయాలు కాగా, మరో వ్యక్తి పరారయ్యాడు. కర్ణాటక పోలీసులు మృతదేహాన్ని హోసకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని కుటుంబ సభ్యులు తెలిపారు.

'ముస్లింలకు సబ్‌ప్లాన్ నిధులు' ఘనత చంద్రబాబుదే..

- ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మాట్లాడుతున్న షాజహాన్ బాషా

మదనపల్లెటౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ముస్లింల ఆర్థికాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ మైనారిటీలు పేరుకే నవాబులు, జాగీర్‌దార్లుగా ఉన్నారు. కానీ వారి వార్షిక ఆదాయం రూ.2లక్షలకు మించడం లేదన్నారు. అటువంటి మైనారిటీల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు రూ.5,434 కోట్లు మంజూరు చేశారన్నారు. మైనారిటి సబ్‌ప్లాన్ కోసం రూ. 2,512 కోట్లు మంజూరు చేశారన్నారు. జగన్ పాలనలో మైనారిటీలకు అన్యాయం చేశారన్నారు. మదనపల్లెలో రూ.2వేల కోట్ల విలువైన వక్ఫ్ భూములను కాపాడాలన్నారు. చిత్తూరు, పుంగనూరు, పలమనేరు ప్రాంతాల్లో వక్ఫ్ భూములను ప్రభుత్వం కాపాడాలన్నారు. మైనారిటీ విద్యార్థుల విదేశీ విద్య కోసం రూ.10 లక్షల చొప్పున చంద్రబాబు కేటాయించారని గుర్తుచేశారు. ఇమామ్, మౌజన్‌ల జీతాలను ఒకే సంతకంతో రూ.45 కోట్లు విడుదల చేసిన ఘన త చంద్రబాబుకే దక్కిందన్నారు. హజ్‌యాత్ర కోసం నిధులు సమకూర్చారని, ఉర్దూ అకాడమీ, మైనారిటీ కార్పొరేషన్ కోసం, నిధులు కేటాయించారన్నారు. క్రిస్టియన్ మైనారిటీల కోసం కూడా కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.

బైక్ ఢీకొని వృద్ధుడు మృతి




వృద్ధుడి మృతదేహం

ములకలచెరువు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం ములకలచెరువు వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...శ్రీ సత్యసాయి జిల్లా తకనల్లు మండలం చీకటిమానిపల్లెకు చెందిన ఆదినారాయణ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య ఉత్తమ్మ, కుమారుడు శివకృష్ణ ఉన్నాడు. కూలి పనుల నిమిత్తం ములకలచెరువుకు వచ్చాడు. సోమవారం స్థానిక షాదీమహల్ వద్ద ముంబాయి - చెన్నై జాతీయ రహదారి దాటుతుండగా మదనపల్లె నుంచి కదిరి వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నాళ్లీ... వివక్ష ఆడపిల్లలకేదీ..రక్ష

- ప్రతి 1000 మంది బాలురకు 925 మందే బాలికలు
- జననాల రేటు 1.78కి పడిపోయిన వైనం



కడప కలెక్టరేట్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర సాంకేతిక రంగాలు పరిఢవిల్లుతున్న సమయంలోనూ ఆడపిల్లలపై వివక్ష తప్పడం లేదు. పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో మహిళలు సత్తా చాటుతున్నప్పటికీ ఆడపిల్లల పుట్టుకను స్వాగతించలేని దౌర్భాగ్య పరిస్థితి. ఆడపిల్లల పుట్టుక ఆర్థిక భారమనే భావనతో మొగ్గ దశలో చిదిమేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ఇందుకు ప్రధానంగా స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు.. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు అబార్షన్లు చేస్తూ ఆడపిల్ల పుట్టుకను అడ్డంకుంటున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై వైద్యశాఖ ఎటూ తేల్చలేకుంది. ప్రతి 1000 మంది బాలురకు ధీటుగా 1000 మంది ఆడపిల్లలు ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. ఆ లక్ష్యం నేరవేర్చే క్రమంలో వైద్యశాఖ, ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు, రెవె న్యూ శాఖలు ఆడపిల్లలను రక్షించుకునేందుకు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ సమావేశాలతో నిరంతరం కాపు కాస్తున్నాయి. కానీ ఆడపిల్లల శాతం ఎక్కడ తగ్గుతోందో లెక్కలు తేల్చలేని పరిస్థితి.

జిల్లాలో పరిస్థితులు చూస్తే ప్రతి 1000 మంది పురుషులకు 925 మంది మహిళలు ఉన్నారు. ఇదీ ఈ నాటి లెక్కకానే కాదు. 2001 నుంచి 2024 వరకు జరిగిన సెన్సస్‌ను పరిశీలిస్తే ఆడపిల్లల శాతం పెరుగుదల శూన్యమనే చెప్పాలి. మరో పక్క జిల్లాలో ఆడపిల్లల జననాలు తగ్గుతున్నాయనే విషయం కేంద్రం గుర్తించింది. 2015 లోనే మోదీ సర్కారు ఆడపిల్లలను బతికిద్దాం... చదివిద్దాం అనే నినాదంతో బాలికా సంరక్షణకు పాటు పడుతున్నా బాలికల శాతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండడం శోచనీయం. వైద్యశాఖ లెక్కల్లో ఆడపిల్లలతో పాటు జననాలు కూడా తగ్గుతుండడం ప్రభుత్వాలను కలవరపడుతున్నాయి. సగటు కుటుంబంలో ఇద్దరు బిడ్డలకు తక్కువ కాకూడదనే లెక్కలు తారుమారై జననాల రేటు కూడా 1.78 శాతంకి పడిపోయింది. ఇది కూడా ఆడపిల్లల శాతం తగ్గడానికి కారణాలంటున్నారు.

అవగాహన పెరగాలి

ఆడపిల్లల శాతం పెంచడం అందరీ బాధ్యత. ఒక్క వైద్యశాఖతో లక్ష్యాలు సాధించడం కష్టం. ఆడపిల్లల తల్లిదండ్రులను ఫెసిలిటీ పోగ్రామ్ ద్వారా సత్కరిస్తున్నాం. ఆడ మగ సమానమనే విష యంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉంది. లేట్ మ్యారేజీల వల్ల కూడా జననాల వృద్ధి రేటు జిల్లాలో పడిపోయింది. సగటు కుటు ంబంలో ఇద్దరు ఉండాల్సిన బిడ్డలు ఇప్పుడు 1.78కు పడిపోయింది. గర్భంలో పిండం పడిన నాటి నుంచి కాన్పు అయ్యేంత వరకు ప్రభుత్వం అన్ని వైద్య సేవలు ఉచితంగా అందిస్తుంది. ఆర్థిక సాయంతో పాటు తల్లీ బిడ్డ సంరక్షణ బాధ్యతను భరిస్తోం ది. గర్భిణులు కాన్పులు ప్రభుత్వాసుపత్రుల్లో చేసుకోవాలి.

-డాక్టర్ నాగరాజు, డీఎంహెచ్ఓ

ఆర్ఎంపీల నిర్వాకంతో...

ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపీలు పల్లె వైద్యంలో పాతుకుపోయారు. జిల్లాలోని 51 పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రుల్లో వైద్యుల సంఖ్య 200కు మించదు. కానీ ఆర్ఎంపీలు మాత్రం సందుకొక ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తూ.. కాన్పులు, అబార్షన్లు చేసేంత వరకు ఎదిగి పోయారు. వీరి నిర్వాకంతో ఆడపిల్లల జనభాకు కత్తెర పడుతోందనే విమర్శలు న్నాయి. దీంతో జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జననాలతో పాటు ఆడపిల్లల పుట్టుకలు గణాంకాల్లో నమోదు జరగడం లేదనే వాదన ఉంది. ఇటీవల అక్కాయపల్లిలో ఓ ఆర్ఎంపీ అబార్షన్లు చేస్తున్న నిర్వాకం గుట్టురట్టయ్యింది.

డెకాయి కేసులు నామమాత్రమే...

జిల్లాలో ఆడపిల్లలు తగ్గుతున్నారంటూ గగ్గోలు పెట్టే వైద్యశాఖ స్కానింగ్ సెంటర్లపై పెద్దగా నిఘా పెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. దశాబ్దకాలం కిందట లింగనిర్ధారణ పరీక్షల్లో ఉమ్మడి జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ఉండే స్కానింగ్ సెంటర్లు పదో పరకకో ఆశపడి ఆడపిల్ల పుట్టుకను అడ్డుకున్నారనేది నగ్నసత్యం. ఇపుడు జిల్లాలో 157 స్కానింగ్ సెంటర్లు ఉన్నా వాటిపై తనిఖీలన్నీ మొక్కుబడే అంటారు. తాజాగా అన్నమయ్య ప్రకాశం జిల్లాలో లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై డెకాయి ఆపరేషన్లు చేసి సెంటర్లను సీజ్ చేసి అక్కడి అధికారులు కేసులు పెట్టారు. మన జిల్లాలో డెకాయి ఆపరేషన్లు నెలకు 5-10 సెంటర్లలో చేయడమే తప్ప ఏళ్లు గడుస్తున్నా ఒక్కటంటే ఒక్క కేసు నమోదు కాలేదు. దీనిపై ఉన్నతాధికారులు వైద్యశాఖను ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉంది.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి : జేసీ



ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేస్తుందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి మండలానికి చెందిన నాగరాజునాయక్ తాను వికలాంగుడినని మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మంజూరు చేయాలని, రాయచోటి మండలానికి చెందిన అబ్దుల్ సత్తార్ రైతు భరోసా నగదు అందడం లేదని, శేషాద్రినాయుడు తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు, ఎస్‌డీసీ రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేలా భరోసా కల్పించండి



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటి టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులపై చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని జిల్లాలోని పోలీసు అధికారులను ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించిన ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితుల సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఫిర్యాదులను స్వీకరించడంలో పోలీసులు ఎటువంటి జాప్యం చేయకూడదని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని బాధితులు వారి పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో గానీ, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చునని ఎస్పీ సూచించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

సీకేదిన్నె, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కింద పడి వెన్నముక దెబ్బతినడంతో ఓ మహిళ తీవ్ర మనస్థాపానికి గురై విష ద్రావణం తాగి ఆత్మ హతాయత్నానికి పాల్పడింది. ఆమె చికిత్స పొందు తూ సోమవారం మృతి చెందింది. ఎస్ఐ కొండారెడ్డి వివరాల మేరకు... మండలంలోని గోపాలపురానికి చెందిన గజ్జెల నారాయణరెడ్డి భార్య గజ్జెల యశోధ కిందపడటంతో వెన్నముక దెబ్బతింది. దీంతో ఆమెకు కడపలోని ఓ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. అనంతరం ఆమె నొప్పి భరించలేక బాధపడుతూ ఉండేది. దీంతో మనస్థాపానికి గురైన ఈనెల 8వ తేదీ రాత్రి విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గుర్తించిన కుటుంబ సభ్యులు కడపలో చికిత్స అందించగా కోలుకోకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఆమె కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దారి విషయమై ఘర్షణ.. నిమ్మచెట్ల నరికివేత



దారికి అడ్డంగా వేసిన మట్టికట్ట

పెండ్లిమర్రి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పరాజుపల్లె గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య దారి విషయమై సోమవారం ఘర్షణ పడి నిమ్మచెట్లను నరికివేశారు. వివరాల్లోకి వెళితే.. నందిమండలం రెవిన్యూ పొలంలో గంగిరెడ్డి, మనోహర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి అనే ముగ్గురు అన్నదమ్ములకు తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఆస్థి ఉంది. ఈ పొలంలో దారి విషయమై గొడవపడి మనోహర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ పొలంలో సాగులో ఉన్న నిమ్మ, వేపచెట్లను తన ఇద్దరు అన్నదమ్ములు నరికి వేశారని, అలాగే నన్ను, నా భార్యను నానా దుర్భాషలాడి కొట్టారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పరిశీలించి.. కేసు నమోదు చేసి విచారణ చేస్తునట్లు తెలిపారు.

వ్యవసాయ మోటర్ల వైర్లు చోరీ

చెన్నూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బలసింగాయపల్లె పరిధి లోని కైలాసగిరికోనకు వెళ్లే దారిలో వ్యవసాయ మోటర్లకు సంబంధించిన వైర్లను ఆదివారం రాత్రి దొంగలు చోరీ చేశారు. దీని విలువ రూ.25వేల వరకు ఉంటుందని మోటర్ల యజమానులు లేవాకు రాము, లేవాకు రవి తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో వైర్లు చోరీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

గజ వాహనంపై లక్ష్మీనరసింహుడు

- వైభవంగా ఊంజల్ సేవ



గజవాహనంపై కొలువుదీరిన లక్ష్మీనరసింహుడు

గుర్రంకొండ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తరిగొండలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారు గజ వాహనంపై భక్తులను కరుణించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయాన్నే స్వామి వారిని మేల్కొలిపి ఆలయశుద్ధి, తోమాల సేవ, అర్చన, పంచామృతాలతో అభిషేకాల అనంతరం ఉత్సవ మూర్తులను తిరుచ్చి వాహనంలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. సాయంత్రం స్వామి వారికి ఊంజల్ సేవను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి స్వామి వారు గజవాహనంపై భక్తులకు దర్శమిచ్చారు. గజవాహనంపై ఆశీనులైన స్వామి వారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా వచ్చారు. స్వామి వారి వాహనం ముందు మహిళలు దీలు మోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

నేడు కల్యాణోత్సవం....

నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవాన్ని టీటీడీ వేద పండితులు కన్నులపండువలా నిర్వహించనున్నారు. అనంతరం విశేష అలంకరుడైన స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

బాలుడి హత్యకేసుపై సీఐడీ విచారణ



వెంగళాయపల్లెలో ప్రజలను విచారిస్తున్న సీఐడీ ఎస్పీ చక్రవర్తి

ప్రొద్దుటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): రాజుపాళెం మండలం వెంగళాయపల్లెలో 2021లో హత్యకు గురైన తనుష్‌రెడ్డి అనే బాలుడి హత్య కేసుకు సంబంధించి సీఐడీ ఎస్పీ చక్రవర్తి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ హత్యకేసులో అప్పటి పోలీసులు కేవలం సైదుగాళ్ల పెద్ద దస్తగిరి అనే ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసు నుంచి అసలు సూత్ర దారులను తప్పించి తమ కుటుంబానికి పోలీసులు అన్యాయం చేశారని బాలుడి తండ్రి సంజీవరెడ్డి సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం వెంగళాయపల్లెలో బాలుడి హత్యకు సంబంధించి గ్రామ ప్రజలను సీఐడీ అధికారులు బహిరంగంగా విచారించారు. అదృశ్యమైన బాలుడి శవం బయటపడ్డ బావి పరసరాలను ఎస్పీ చక్రవర్తి స్వయంగా పరిశీలించారు. పోలీసుస్టేషన్‌లో రికార్డు లను తనిఖీ చేశారు. అలాగే బాలుడు అదృశ్యమైన దగ్గరి నుంచి బావిలో శవమైతేలిన వరకు జరిగిన ఘటనలను తనుష్‌రెడ్డి తండ్రి సంజీవరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఈవిచారణకు ఎస్పీ చక్రవర్తితో పాటు సీఐ డీ డీఎస్పీ రసూల్ సాహెబ్, సీఐ రంగస్వామి, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, రూరల్ సీఐ మద్దిలేటి, రాజుపాళెం ఎస్ఐ కత్తి వెంకట రమణలు ఉన్నారు.


ఖాజీపేటలో పేలనున్న ఐపీ బాంబు?

- రూ.కోటికి పైగా అప్పులు చేసి పరార్

ఖాజీపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఖాజీపేటలో ఓ దుకాణదారుడు మాయమాటలతో జనాన్ని మోసం చేసి కోటికిపైగా అప్పులు చేసి పారిపోయినట్లు తెలుస్తోంది. ఖాజీపేట పాత బ్యాంకు పక్కన మూడు సంవత్సరాల క్రితం అనంతపురం జిల్లా నుంచి వచ్చిన ఓ వ్యక్తి కిరాణా దుకాణాన్ని పెట్టి వ్యాపారం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో అతను ఇక్కడే పెళ్లి కూడా చేసుకున్నాడు. అతడు అందరికీ నమ్మకంగా ఉండటంతో వ్యాపారానికి డబ్బులు కావాలని అడగగానే చాలామంది డబ్బులు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఆ వ్యక్తి రెండు సంవత్సరాల్లో కోటికిపైగా అప్పు చేసినట్లు తెలుస్తోంది. నాలుగు రోజులుగా దుకాణం తెరవకపోవడంతో పాటు సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో రుణదాతలు ఐపీ భయంతో భయపడుతూ ఈ విషయంపై చర్చించుకుంటున్నారు. అప్పులు తీసుకున్న వారికి అధిక వడ్డీ ఇస్తుండటంతో కొంతమంది మోసపోయారు. కొన్ని సంవత్సరాల క్రితం ఇక్కడే వేరే జిల్లాకు చెందిన వ్యక్తి ఐపీ పెట్టి పారిపోవడంతో ప్రస్తుతం అలాగే జరుగుతుందేమోనన్న ఆందోళనలో అప్పులు ఇచ్చిన వారు ఉన్నారు.

నిద్రావస్థలో... నిఘా నేత్రాలు

- కడప నగరంలో పనిచేయని సీసీ కెమెరాలు
- ఏర్పాటుకు పోలీసుల కసరత్తు



వన్‌టౌన్ సర్కిల్‌లో గతంలో పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

కడప క్రైం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం.. నేరాలు అదుపు, నిందితుల వేటలో నిఘా నేత్రాలది కీలకపాత్ర. అలాంటి సీసీ కెమెరాలు ప్రస్తుతం నగరంలో నిద్రావస్థలో ఉన్నాయి. ఫలితంగా నేరాలు జరిగినప్పుడు పోలీసులు నిందితులను గుర్తించలేకపోతున్నారు. వివరాలిలా...

కడప నగరంలో 2017లో కమాండెంట్ కంట్రోల్ వ్యవస్థ ఏర్పాటు చేసి 270కి పైగా కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పైనున్న మానిటర్ ద్వారా పర్యవేక్షిస్తుండేవారు. ఏదైనా చిన్న చిన్న సమస్య జరిగినా నిమిషాల్లో అక్కడకి బ్లూకోల్ట్ సిబ్బందిని పంపించి నేరాలు అదుపు చేసేందుకు ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయి. అలాగే చోరీ కేసులు, ఘర్షణలు, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులను సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా పోలీసులు చేదించారు. అయితే గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నగరంలో ఉన్న సీసీ కెమెరాలను తొలగించారు. ఇప్పుడు వాటిని ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రధాన సర్కిళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతా లు, చైన్‌స్నాచింగ్ లాంటి ఘటనలు జరిగే ప్రాంతాలను గుర్తించి 400కు పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

కడప నగరంలో 275కు పైగా కెమెరాలు పనిచేస్తుండేవి. ప్రస్తుతం 13 మాత్రమే పనిచేస్తున్నాయి. అవి కూడా కొన్ని సర్కిళ్లతో పాటు రోడ్డు విస్తరణ జరగని ప్రాంతాల్లోనే ఈ సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. ఇర్కాన్ సర్కిల్ నుంచి సాక్షి సర్కిల్, సాక్షి సర్కిల్ నుంచి ఊటుకూరు సర్కిల్, ఊటుకూరు సర్కిల్ నుంచి బీపీసీ సర్కిల్ మీదుగా నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఈ సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసి మొత్తం కేబుల్ కనెక్షన్ ద్వారా వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి అక్కడ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ వస్తున్నారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో సీసీ కెమెరాలకు ఉన్న కేబుల్ వైర్లు కట్ చేశారు. దీంతో సీసీ కెమెరాల కంటే కేబుల్ ఖర్చు ఎక్కువ వస్తుంది. దీంతో పోలీసులు దాతల సహకారంతో పునఃనిర్మించేందుకు చర్యలు చేపడుతున్నారు.



వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీసీ ఫుటేజీల మానిటరింగ్ సిస్టం


400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నాం

కడప నగరంతో పాటు నేర నియంత్రణ కోసం ప్రధాన జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సీసీ కెమెరాల విషయమై ఎస్పీ అశోక్‌కుమార్ నగర కమిషనర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని.. త్వరలో అందరి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం.

-వెంకటేశ్వర్లు, కడప డీఎస్పీ

మార్చి 31 వరకు కేసీకి నీటిని విడుదల చేయాలి

చాపాడు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కేసీ కెనాల్, చాపాడు కాలువలకు ఈనెల 31 వరకు సాగునీటిని విడుదల చేయాలని కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ ద్వార్శల గురివిరెడ్డి అధికారులను కోరారు. కేసీకెనాల్ నంద్యాల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రతాప్‌కు సోమవారం ఆయన వినతి పత్రం పంపించారు. కేసీకెనాల్‌కు ఉపకాలువలు అయిన చాపాడుచానెల్, ఏటూరు కాలువ, కొండపేట కాలువల పరిధిలో సాగు చేసిన వరి, పసుపు, మిరప, మినుము, ఇతర పైర్లు ఎండిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అవి కోత దశలో ఉన్నాయన్నారు. జిల్లాలోని 13 చెరువులకు కూడా నీటిని నింపాల్సిన అవసరం ఉందన్నారు.



సెక్యూరిటీ గార్డ్ కావలెను
కడపజిల్లాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q : 5th - 10th P / Fail డ్యూటీ: 12గంటలకు, జీతం: 12,000/- సంప్ర : 97035 08754, 70950 04007
Ajc-233703

ముస్లీం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో, నంద్యాల జిల్లా. సెల్: 87908 44959 (2వ సంబంధాలు కలవు)
AJL-229079

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్)గోల్డెన్ ట్రేడింగ్‌కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 226961

CHANGE OF NAME
I, AVULA SREENIVASULU (Old Name) S/o A. Ramanaiah, R/o 43/218-4-9-1, Prakash Nagar, Kadapa do hereby change my name to AVULA SRINIVASULU (New Name). Hence forth then now I may be called AVULA SRINIVASULU
AJC-87

CHANGE OF NAME
★ I, Shaik Parveen W/o Syed Moula Ali, R/o D.No:37/493, Nehru Nagar Chinna Chowk, Kadapa 516002 AP, have changed my name from Shaik Parveen (old name) to Syed Ayesha Parveen (new name). AJH-003121

PLOT FOR SALE
42 నెలల సులభ వాయిదా పద్ధతిలో ప్లాట్లు అమ్మకానికి కలవు. 0% వడ్డీ, తిరుపతి IIT & IISER కి సమీపంలో స్పాట్ రిజిస్ట్రేషన్. సెల్ : 9000637999, 8801501376
AJT - 5101

ఆంధ్రజ్యోతిలో ప్రకటనలకోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

మోడల్ స్కూల్ పేరుతో విద్యార్థుల తరలింపు తగదు

సిద్ధవటం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ పేరుతో విద్యార్థులను తరలించవద్దని విద్యాకమిటీ ఛైర్మన్ బాలకిషోర్ తెలిపారు. సోమవారం కమ్మపాలెం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళావతి మాట్లాడుతూ 3, 4, 5 తరగతుల విద్యార్థులను ప్రీ మోడల్ స్కూల్ కింద జంగాలపల్లె పాఠశాలకు బదలాయించేందుకు తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. విద్యాకమిటీ ఛైర్మన్ బాలకిషోర్ మాట్లాడుతూ సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న జంగాలపల్లి పాఠశాలకు పిల్లలను పంపించే ప్రసక్తే లేదన్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ జయసింహాకు వినతిపత్రం సమర్పించారు. మండల అభివృద్ధి అధికారి ఫణిరాజకుమారి, ఎంఈవో-2 అరుణ పాల్గొన్నారు.

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (APVVP)

జిల్లా వైద్యశాలల సేవల సమన్వయాధికారి వారి కార్యాలయం, పూర్వ చిత్తూరు జిల్లా

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్), పూర్వ చిత్తూరు జిల్లా పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఖాళీగా ఉన్న పారా మెడికల్ ఇతర పోస్టులకు 26 ఖాళీలు కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులను 10.03.2025 నుండి 15.03.2025 సాయంత్రం 05.00 గంటల వరకు ఆహ్వానించడమైనది. పూర్తి వివరాలకు చిత్తూరు వెబ్‌సైట్: https://chittoor.ap.gov.in నుండి పరిశీలించగలరు.

సం/- జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి (మెంబర్ కన్వీనర్ DCHS), చిత్తూరు.

సం/- కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్ & ఛైర్మన్ జిల్లా సెలక్షను కమిటీ చిత్తూరు

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, ఠానే బేలాపూర్ రోడ్,మన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చుటానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 20.03.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్.నం.1-5-164, 1వ అంతస్తు, బర్మాస్ట్రీట్,మదనపల్లి,అన్నమయ్య జిల్లా-517325

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
MNDPLPJ2409300003	M LAKSHMI DEVI	PUNGAPJ2409110001	M BHASKAR
PUNGAPJ2409280001	G KAMALAMMA	PUNGAPJ2409110002	M BHASKAR
MNDPLPJ2409180001	B CHINNA NARASIMAULU	PUNGAPJ2409110003	GODDILLA SADEEP KUMAR
PILERPJ2409160003	D VENKATA SUBBIAH		

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ B.DATTA PRAVEEN ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 11.03.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : మదనపల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 20.03.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్.నం.2-164, 1వ అంతస్తు, బిల్వేల్ రోడ్,చలపతి కాంప్లెక్స్,రాజంపేట,అన్నమయ్య జిల్లా-516115

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
CHTWLPJ2409210005	AVULA SUNITHA	CHTWLPJ2409040002	EDIKA MURALI
CHTWLPJ2409190003	SREENUVASULU P PENEGALURU		

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 11.03.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : రాజంపేట శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank రాయచోటి-II (13194) బ్రాంచ్ ట్రంక్ రోడ్, రాయచోటి, అన్నమయ్య జిల్లా, ఎపి-516269

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

కు:
ఋణగ్రహీత(లు): (1). మురికినాటి రామమోహన్ రెడ్డి, తండ్రి: ఎమ్ చలమరెడ్డి, డి నెం.25/46-1, రెడ్డిస్ కాలనీ, గుడి దగ్గర, బీతల్ కాలనీ, రాయచోటి-516269. **(2). మురికినాటి రుతు కుమారి,** భర్త: మురికినాటి రామమోహన్ రెడ్డి, డి నెం.25/46-1, రెడ్డిస్ కాలనీ, గుడి దగ్గర, బీతల్ కాలనీ, రాయచోటి-516269. **హామీదారు: మురికినాటి మధుసూదన్ రెడ్డి,** తండ్రి: ఎమ్ సత్యంరెడ్డి, డి నెం.26/62-బి, బీతల్ కాలనీ, రాయచోటి-516269.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, రాయచోటి-II బ్రాంచ్ నుండి మురికినాటి రామమోహన్ రెడ్డి, మురికినాటి రుతు కుమారి (ఋణగ్రహీతలు), శ్రీ మురికినాటి మధుసూదన్ రెడ్డి (హామీదారు) పొందిన ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం లోన్ తేది:	తేది 03-03-2025 నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
మార్టుగేజ్ లోన్ అకౌంట్ నెం. 31947830000070	రూ.14,00,000/- తేది 23-11-2015	రూ.7,72,465.49 తేది 03-03-2025 నాటికి	11.85% Plus 2% Penal Interest

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసుకు షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 28-02-2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.7,72,465.49/- (అక్షరాల ఏడు లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయల నలభై తొమ్మిది పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఐచ్ఛికంగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్‌సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

అన్నమయ్య జిల్లా (మునుపు వైయస్‌ఆర్ కడప జిల్లా సేల్ డీడ్ మరియు MODTD ప్రకారం), రాయచోటి సబ్-డిస్ట్రిక్ట్, రాయచోటి గ్రామపొలం, బీతల్‌కాలనీ ఏరియా, సర్వే నెం.830/1, ప్లాట్ నెం.41, డోర్ నెం.25/46-1 కలిగిన **64 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇల్లు. హద్దులు:** తూర్పు: 18 అ॥ల వెడల్పు రాస్తా, పడమర: మురికినాటి సరోజమ్మ గారి ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నెం.42 ఇల్లు, దక్షిణం: 12 అ॥ల వెడల్పు రాస్తా. **కొలతలు:** తూర్పు-పడమర: 36 అ॥లు, ఉత్తరం-దక్షిణం : 16 అ॥లు. మొత్తం విస్తీర్ణం 576 చ॥అ॥ లేదా 64 చ॥గ॥. డోర్స్, డోర్ ఫ్రేమ్స్, కిటికీలు, అలమరాలు, ఎలక్ట్రిసిటీ సర్వీసు కనెక్షన్ (హెచ్ఎస్‌సి) నెం.6284 మరియు పడమర, ఉత్తరంవైపునున్న గోడలపై 1/2 ఉమ్మడి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో కూడిన ఆర్.సి.సి. బిల్డింగ్.
టైటిల్ హోల్డర్: మురికినాటి రామమోహన్ రెడ్డి, తండ్రి: మురికినాటి చలమరెడ్డి.

తేది: 03-03-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాయచోటి కెనరా బ్యాంక్

అంగన్వాడీల వేతనాలు పెంచాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

రైల్వేకోడూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు పెంచాలని సోమవారం రైల్వేకోడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్, సీఐటీయూ మండల కార్యదర్శి జాన్‌ప్రసాద్, కోడూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలు దేరిన అంగన్వాడీలను పోలీసులతో అడ్డుకోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నా ఇంత వరకు వేతనాలు పెంచలేదన్నారు. అనంతరం తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకుమారి, శిరీషా, లీలావతి, ఈశ్వరమ్మ, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను అరెస్టు చేయడం దారుణం

రాజంపేట టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై విజయవాడకు వెళుతున్న కార్యకర్తలను పోలీసులు అదుపులో తీసుకోవడం దారుణమని ఏఐటీయూసీ నియోజకర్గ కార్యదర్శి సికిందర్ ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను అణచివేస్తే ఆగవన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, నరసింహా, జమాల్, సహాయ కార్యదర్శి రమణ, రవి, రాఘవ పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతి

పుల్లంపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు సోమవారం తహసీల్దారు అరవిందకిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు వై.విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సుండుపల్లె, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు డిమాండు చేశారు. ఈ మేరకు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం ఇవ్వాలని, మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్లుగా చేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు, టీఏ, డీఏ బిల్లులు ఇవ్వాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ విద్యార్థులకు తల్లికి వందనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ఆవిర్భావ సభకు తరలివస్తున్న జనం

● జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జి అతికారి కృష్ణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అతికారి కృష్ణ, తదితరులు

రాజంపేట టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గాల వారిగా పెద్దఎత్తున తరలివస్తున్నారని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జి అతికారి కృష్ణ పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ జనసేన కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పవన్‌కల్యాణ్ పాత్ర అమోఘమన్నారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు జనం జేజేలు పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అతికాది దినేష్, రెడ్డి రాణి, జోగినేని మణి, టైల్స్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'లో వైసీపీ మోసం

సిద్దవటం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): 'ఆడుదాం ఆంధ్రా'తో క్రీడాకారుల నైపుణ్యత వెలికితీసి ప్రోత్సహిస్తామని వైసీపీ ప్రభుత్వం ఘరానా మోసం చేసిందని అతికారి కృష్ణ అన్నారు. మండలంలోని బంగారుపేట వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని, క్రీడలను ప్రారంభించి పబ్లిసిటీ చేసుకున్నారే తప్ప ఏ క్రీడాకారునికి న్యాయం జరగలేదని, వీటన్నింటిపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండు చేశారు.

'జనావాసాల మధ్య మద్యంషాపు వద్దు'

రాయచోటి(కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జనావాసాల మధ్య మద్యంషాపు వద్దని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని చిత్తూరు రోడ్డు బ్రాందీ షాపును మదనపల్లె రోడ్డులోని విద్యాసంస్థల సమీపంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డీఆర్‌వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె రోడ్డులో చాలా విద్యాసంస్థలు ఉన్నాయని, ఇక్కడ బ్రాందీషాపు ఏర్పాటు చేయడం వలన మందుబాబులతో మహిళలు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు ప్రమీల, స్థానిక మహిళలు భార్గవి, శ్యామల, రంగసుధా, ప్రభావతి, సూర్యకళ, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రోల్ మోడల్‌గా ఎదగాలి

రాయచోటిటౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చిన్ననాటి నుండే రోల్‌మోడల్‌గా ఎదగాలని స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణ పరిధిలోని గాలివీడు రోడ్డులో ఉన్న అర్చనా కళాశాలలో సోమవారం 250 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు పెట్రోల్ లీడర్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుందన్నారు. ఐదు రోజుల పాటు సాగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కౌట్‌లో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం అర్చనా విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ స్కౌట్ ద్వారా విద్యార్థులకు శారీరక, మానసిక వికాసం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ ఓసీ లక్ష్మీకర్, హెడ్‌డబ్ల్యూబీ నిర్మల, స్కౌట్ మాస్టర్‌లు నాగరాజ, గైడ్ కెప్టెన్లు గోవిందమ్మ, స్వర్ణలత, వాణిశ్రీ, రాధ, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీలమని ఇబ్బంది పెడుతున్నారు..

● జేసీకి గ్రామస్థుల ఫిర్యాదు

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం పొన్నేటిపాలెం గ్రామం పనసమాకులపల్లె ఎస్సీ కాలనీకి చెందిన వారిని అగ్రకులస్తులు తమ గ్రామంలోకి రావద్దని ఇబ్బంది పెడుతున్నారని సోమవారం జాయింట్ కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... వినాయకచవితి పండుగ నిమజ్జనం సందర్భంగా అదే గ్రామానికి చెందిన కొంతమంది అగ్రకులస్తులు ఎస్సీ వారిపై దాడికి పాల్పడ్డారని వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. ఈ విషయాన్ని అగ్రకులానికి చెందిన వారు సీరియస్‌గా తీసుకుని ఎస్సీ కులాలకు చెందిన వారు ఎవరు కూడా ఈ గ్రామంలో ఉండటానికి వీలు లేదని హుకుం జారీ చేశారన్నారు. ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదే విషయం మదనపల్లె ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదని వారు పేర్కొన్నారు. మా ఊరి వీఆర్‌వో కూడా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. గ్రామంలో దాదాపు 18 ఎస్సీ కుటుంబాల వారు ఉన్నామని, మాకు భూములు ఏమీ లేవని మేము అగ్రకులాలకు చెందిన వారి భూములు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ విషయం జరిగిన తర్వాత అగ్రకులస్తులు మా పొలాల్లోకి రావద్దు అంటూ తమను ఇబ్బందులు పెడుతున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై జేసీ స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగి వెళ్లిపోయారు.

ఈ విషయమై పొన్నేటిపాలెం వీఆర్‌వో నారాయణ మాట్లాడుతూ ఎస్సీలను గ్రామ బహిష్కరణ చేశారనడంలో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. నాది సొంత ఊరు కూడా కాదని, అక్కడ నా ఉద్యోగ బాధ్యత మాత్రమే నెరవేరుస్తున్నానని తెలిపారు. ఎస్సీలు, అగ్రవర్ణాల వారి మధ్య ఉన్న విభేదాలను అధికారులు, సిబ్బందిపై రుద్దడం సరికాదన్నారు. ఎస్సీలను గ్రామ బహిష్కరణ చేసే అంత పని ఇక్కడ జరగలేదన్నారు. వినాయక చవితి రోజు జరిగిన సంఘటన తర్వాత కూడా అందరూ కలిసిమెలసి ఉన్నారని ఆయన తెలిపారు.



కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఎస్సీలు

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం


● టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు



పోలిచెరువు నుంచి నీటిని విడుదల చేస్తున్న చమర్తి

రాజంపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ రాజంపేట పార్లమెట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. సోమవారం రాజంపేట మండలం తాళ్లపాక చెరువు నుంచి ఆయకట్టుదారులకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను, కుంటలను, కాలువలను ఆధునీకరించి రైతులకు కావాల్సిన సాగునీటిని అందిస్తున్నామన్నారు. ప్రతి రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం అన్నిరకాల బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, తాళ్లపాక నాయకులు అదృష్టదీపుడు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యంనాయుడు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రైల్వేకోడూరు ఎమ్మెల్యే, విప్ అరవ శ్రీధర్ తెలిపారు. సోమవారం రైల్వేకోడూరు సిద్ధేశ్వర థియేటర్ కళ్యాణ మండపంలో జనసేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న పిఠాపురంలో జన సేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. జనసే న కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి అతికారి క్రిష్ణ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలు మేలు

ఓబులవారిపల్లె, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ద్వారా పండించిన పంటలు ఎంతో మేలు అని మండల అగ్రికల్చర్ అధికారి మల్లిక అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం దగ్గర కూరగాయల స్టాల్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రకృతి పంటలు, కూరగాయలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. కార్యక్రమంలో బుల్లయ్య, రమణారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ శివక్రిష్ణ, ఐసీఆర్‌పీ సిబ్బంది హాజరయ్యారు.

15న ధ్వజ స్తంభ ప్రతిష్ఠ

నందలూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న గొల్లపల్లెలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఈనెల 15వ తేదీన ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు 13నుంచి మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. 13న గోపూజ, మహాగణపతి పూజ, యంత్రాభిషేకం, 14న ఆవాహిత పూజలు, యంత్రాభిషేకాలు, గ్రామోత్సవం, 15న కలశ ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని తెలిపారు.

జాతీయ ఐపీ యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

కురబలకోట, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించే జాతీయ ఐపీ యాత్ర పోస్టర్లను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ఎన్.ద్వారకనాథ్, ప్రిన్సిపాల్ యువరాజ్, డీన్ తులసీరామ్‌నాయుడు, అసోసియేట్ డీన్ శివయ్య తదితరులు ఆవిష్కరించారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేథో సంపత్తి భవిష్యత్‌ను ఎలా రూపొందిస్తుందో అన్వేషించడానికి ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు సృజనాత్మక రచనలను, సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భౌగోళిక సూచికలు, ట్రేడ్ మార్క్‌లు, కాపీరైట్స్, మేథో సంపత్తి హక్కుల అంశాలను నిపుణులు తెలియజేస్తారన్నారు.



జాతీయ ఐపీ యాత్ర పోస్టర్ల ఆవిష్కరిస్తున్న కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్

జాబ్ మేళాను విజయవంతం చేయాలి

రైల్వేకోడూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఈనెల 12వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎంపీడీవో నాగార్జునరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నాలుగు కంపెనీల ప్రతినిధులు 1045 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. పది, ఇంటర్, ఏదైనా డిగ్రీ, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ చదువుకున్న 18 నుంచి 30 సంవత్సరాలవారు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కల్వర్టును ఢీకొన్న కారు..

ఇరువురికి గాయాలు

రామాపురం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని బండపల్లి టోల్‌గేటుకు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైనట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి పట్టణానికి చెందిన కొండా వనజ, భర్త నాగిరెడ్డి కడప నుంచి ఏపీ ఎల్‌జెడ్ 7610 నెంబరు గల కారులో రాయచోటికి వస్తున్నారని, బండపల్లి టోల్‌గేట్ వద్దకు రాగానే కారు వేగంగా వచ్చి కల్వర్టును ఢీకొని కాలువలో బోల్తాపడిందన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధి కూలీకి గాయాలు

సంబేపల్లె, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం పనులలో సోమవారం నారాయణరెడ్డిపల్లి గ్రామం కొండావాండ్లపల్లికి చెందిన విమలమ్మ అనుకోకుండా కాలుజారి గుంతలో పడడంతో గాయాలైనట్లు స్థానిక కూలీలు తెలిపారు. రైతు కృష్ణయ్య పొలంలో వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులు చేస్తున్నారు. కాలుజారి గుంతలో పడడంతో ఆమెను స్థానికులు రాయచోటిలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించగా కాలు విరగడంతో ఆపరేషన్ చేసినట్లు తెలిపారు.

గృహనిర్మాణాలకు పెరిగిన నిధులు

గాలివీడు, మార్చి10(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు గతంలో కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిధులను పెంచిందని ఏఈ రమేశ్‌నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని గాలివీడులో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మండలంలో గతంలో మంజూరైన గృహాల్లో 270 పునాది, గోడల స్థాయిలో నిలిచిపోయాయని తెలిపారు. వీరికి ప్రస్తుతం ఎస్టీలకు రూ.75 వేలు, బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు అదనంగా ఇస్తుందని, పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికే ప్రభుత్వం ఈ నిధులను కేటాయించిందన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామాపురం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో ఆరుబయట నిద్రించేటప్పుడు ఇళ్లకు తాళాలు వేసుకుని ఇంటి సమీపంలో ఉండే గొర్రెలు, మేకల దొడ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆకతాయిలు, తాగుబోతులు ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చునని హెచ్చరించారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ చెనిక్యాయలపల్లెలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు ఇళ్లలో చొరబడి విలువైన వస్తువులు లేకపోవడంతో చెల్లాచెదురుగా వేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్ సంఘటన జరిగిన విధానంపై ఆరా తీశారన్నారు. గ్రామాల్లో రాత్రివేళల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి : బీజేపీ

గాలివీడు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి యర్రగాని భాస్కర్‌రెడ్డి, గాలివీడు మండల అధ్యక్షుడు గొట్లమిట్ట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 928, 1483 బుట్టిగారిపల్లె సమీపంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అంతేగాక ఆ భూములను ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను కలుపుకొని అక్రమ వెంచర్లు వేస్తున్నారని తెలిపారు. తక్షణమే విచారణ జరిపి అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పెనగలూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చక్రంపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లేబాకు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ సమాజం పట్ల చైతన్యం కలిగి ఉండాలన్నారు. విద్యాకమిటీ ఛైర్మన్ సావిత్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి. అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందు బాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్

ప్రకటనలపై జి.యస్.టి. 5% అదనం

యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె
చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 ప్రొద్దుటూరు : 9985921354, పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 మైదుకూరు : 7989603861 రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 బద్వేలు : 9985921375 కోడూరు : 9985411193

పూత రాలిపోతోంది..

మామిడి చెట్టుకు వచ్చిన పూత




రైల్వేకోడూరు నియోజకవర్గంలో మామిడి తోటలు విస్తారంగా సాగులో ఉన్నాయి. ఈ ఏడాది మామిడిపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఎందుకంటే గత ఏడాది డిసెంబరులో రావాల్సిన పూతలు జనవరి నెలాఖరికి వచ్చాయి. లేటుగా వచ్చినా లేటెస్టుగా అన్నట్లు.. పూత విరబూసింది.. దీంతో దిగుబడి పెరుగుతుందని రైతులు ఆశించారు. ఆ ఆనందం పదిరోజులు కూడా నిలవక ముందే కళ్ల ముందే వచ్చిన పూత వచ్చినట్టే రాలిపోతోంటే రైతులు అయోమయ స్థితిలో పడ్డారు.

- కొన్ని తోటల్లో ఇప్పటికీ పూతలు రాని వైనం
- ఆందోళనలో మామిడి రైతులు


రైల్వేకోడూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాదిలో వాతావరణ పరిస్థితులు రైతులకు పెద్దగా అనుకూలించలేదు. గత ఏడాది డిసెంబరులో రావాల్సిన పూతలు జనవరి నెలాఖరికి వచ్చాయి. ఆలస్యంగానైనా పూత విరగబూసింది. దీంతో దిగుబడి పెరుగుతుందని రైతులు ఆశపడ్డారు. కానీ వచ్చిన పూతలు వచ్చినట్టు రాలిపోతోంటే ఆందోళన చెందుతున్నారు. పూత రాలిపోయి కాడలు కనిపిస్తుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు లాభాలు చేకూర్చే విధంగా లేవని వాపోతున్నారు. ఎకరాకు ఇప్పటికే దున్నకాలు, కూలీలు, మందులు తదితర వాటికి సుమారుగా రైతులు రూ. 50 వేలు ఖర్చు పెట్టారు. ఒక్క కాడకు పూతంతా పోను పది పిందెలు నిలిస్తే ఆ పిందెలు కూడా పాలిపోయిన రంగులో రాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కొన్ని తోటల్లో జీవన ఎరువుల వాడకం చేసినా పెద్ద ఫలితాలు రావడం లేదని రైతులు చెబుతున్నారు. మామిడి సేద్యంలో లాభాల కంటే ఎక్కువగా నష్టాలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుమాణి, తోతాపూరి, నీలం, రసాలు, కాలేపాడు, రెడ్డిపసందు, నీలిగోవా, బేనీషా, మాల్గోవా, నూనెపసందు, పునాసా, పులిహోరా, అల్లీపసందు, నాటు కాయలు, అతిమధురం, స్వర్ణజంహీర్, ఖాదర్, మల్లికా, పోలూరా తదితర రకాలను రైతులు ఇక్కడ పండిస్తున్నారు. ఈ ఏడాది మొత్తం మీద 15 శాతం దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. అదే కాకుండా పూతలు ఆలస్యంగా వచ్చినందు వల్ల ఇతర ప్రాంతాలైన విజయవాడ, చిత్తూరు, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో ముందుగానే పూతలు వచ్చి కాయలు ఒక్క నెలలో కోతకు వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. రైల్వేకోడూరు ప్రాంతంలో వచ్చే కాయలకు డిమాండ్ పెరగవచ్చునని వ్యాపారాలు బేరీజు వేసుకుంటున్నారు. రైల్వేకోడూరు ప్రాంతంలో మామిడి డిమాండ్ ఉన్నప్పటికి ఎక్కువగా కాయలకు మంగు ఏర్పడుతోంది. దీంతో కొంత మేరకు ధరలు తగ్గుతున్నాయి. మంగు రాకుండా ఉండాలంటే వేప నూనె పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచిస్తున్నారు. రుమాణి, పునాసా తదితర మామిడి రకాలు గత ఏడాది లో రెండు సార్లు కాపు నిచ్చాయి. దీంతో కాపుకాసిన రైతులకు మంచి లాభాలు వచ్చాయి. నీరు, ఎరువులు, మందులు తదితర వాటిని పద్ధతి ప్రకారం చేస్తే దిగుబడులు వస్తాయని ఉద్యాన శాఖ అధికారులు అంటున్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు కూడా పూత రాలిపోవడం జరుగుతోందని రైతులు అంటున్నారు. వీటి అన్నింటికి కారణం వాతావరణంలో మార్పులే కారణం అని రైతులు భావిస్తున్నారు.



ఇప్పటి వరకు మామిడి చెట్లకు రాని పూత



వచ్చిన పూత అంతా మాడిపోయి పది పిందెలు మిగిలిన దృశ్యం



మామిడిపై ఆశలు సన్నగిల్లుతున్నాయి..



మామిడిపై రాను, రాను ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రతి ఏటా కొమ్మలు కత్తిరింపులు, ఎరువులు, నీరు, కూలీలు, దున్నకాలు తదితర వాటికి ఎకరాకు ఖర్చు రూ. 40 నుంచి రూ. 50 పెట్టాల్సి వస్తోంది. పెట్టుబడి ఎక్కువైంది. రాబడి తగ్గింది. వచ్చిన పూత నిలవడం లేదు. పూతంతా కళ్ల ముందే రాలిపోతోంది. మామిడి లేకుండా వేరే పైర్లు పెట్టుకుంటే మంచి ఆదాయం వస్తుంది.

- మలిశెట్టి మాధవయ్య, వెంకటరాచపల్లె

పూత ఫుల్.. పిందె నిల్..



సింగనమల వద్ద మెండుగా కనిపిస్తున్న మామిడి పూత

పెనగలూరు, మార్చి 10 (ఆంధ్ర జ్యోతి): మామిడి రైతులను పూత ఊరించి ఉసూరుమనిపించింది. పూత ఫుల్‌గా వచ్చినా పిందెలు మాత్రం మచ్చుకైనా కనిపించలేదు. వాతావరణంలో మార్పులు, అధిక సేంద్రియ ఎరువుల వల్ల కూడా పిందెలు రాకుండా పూత రాలిపోతోందని పలువురు పేర్కొంటున్నారు.

విరబూసిన మామిడి

వీరబల్లి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): వీరబల్లి బేనీషాకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. వీరబల్లి బేనీషా బెంగుళూరు, మహారాష్ట్ర, చెన్నై, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతుంది. మండలంలో మొత్తం 5040 ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ఈ ఏడాది ఎక్కడ చూసినా పూత కనబడుతోంది. అక్కడక్కడా పిందెలు కనపడుతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మందుల పిచికారి తగ్గించాలి..



పూత పిందెగా మారడానికి తోటల్లో తేనెటీగలు, ఈగలు ఉండాలి. అవి ఉండాలంటే రసాయనిక మందుల పిచికారి తగ్గించాలి. రెండు రోజులకు నీరందించాలి. పూత పిందెగా మారాలంటే మల్టీకే 10గ్రాములు ఒక గ్రాము ఒక లీటర్ నీటిని కలిపి పిచికారీ చేయాలి. మ్యాంగో స్పెషల్ ఐదు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అదేవిధంగా ప్లానోఫిక్స్ అనే హార్మోన్‌ను 0.25 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

- వనిత, ఉద్యానశాఖ అధికారి



వీరబల్లిలో విరబూసిన మామిడి పూత

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెఅర్బన్, మార్చి 10(ఆంధ్ర జ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు టూటౌన్ సీఐ రామచంద్ర తెలిపారు. మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె, గజ్జల కుంటకు చెందిన ఎస్ రాజు (35) స్థానిక టమోటా మండీలో దినసరి కూలీగా పని చేస్తుంటాడు. పదేళ్ల క్రితం భార్యను వదిలేసి, గజ్జల కుంటకు చెందిన మహిళతో సహజీవనం చేస్తున్నాడు. ఆదివారం రాత్రి గొడవ పడి కొట్టడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. కాగా, సోమవారం ఉదయం ఎంతకూ తలుపు తీయకపోవడంతో స్థానికులు కిటికీలోంచి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించాడు. వారు అందించిన సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన మదనపల్లె మండలం, అంకిశెట్టిపల్లె పంచాయతీలో చోటు చేసుకుంది. తాలుకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం కుటుంబ కలహాలతో మదనపనల్లె మండలం, అంకిశెట్టిపల్లె గ్రామం, రామాపురంకు చెందిన శ్రీనివాసులు కుమారుడు నాగేష్(25) పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిఉండడంతో స్థానికులు గుర్తించి వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. . తాలూకా సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

లైంగిక దాడి కేసులో ఇద్దరు అరెస్టు

మదనపల్లె అర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): లైంగిక దాడి కేసులో సోమవారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. నిమ్మనపల్లె మండలం, తవళం పంచాయతీ, నారాయనివారిపల్లె- నల్లంవారిపల్లెకు మధ్య నారాయణరెడ్డికి చెం దిన వ్యవసాయ బావి వద్ద గత నెల 27న పాలు పోసి ఇంటికి వెళు తున్న ఓ మహిళను నల్లవారిపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు సురేంద్ర(33),రమణ కుమారుడు నాగేంద్ర (23) అడ్డగించి లైంగికదాడి చేయడంతో పాటు, ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. ఈనెల 7న ఆమె ఫిర్యాదు చేయడంతో ఆదివారం నిమ్మన పల్లె మండలం, దిగువపల్లె పంచాయతీ, నిమ్మనపల్లె, మదనపల్లె మెయిన్‌రోడ్డులో హిందూస్థాన్ పెట్రోలియం వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ల్యాబ్‌ల తనిఖీ

మదనపల్లె అర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం అమరావతి డిప్యూటీ డైరెక్టర్ ఏటీ రామనాథరావు మైక్రోబయాలజీ ల్యాబ్, పీపీ యూనిట్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ పరీక్షలను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి జ్వరం కేసును రక్త పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ హిమైషి, షమీమ్, జానకీరామ్, సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లా ఖాన్ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని త్యాగరాజవీధి ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, సబ్ యూనిట్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు అందించారు.

లారీని ఢీకొన్న ప్రైవేటు స్కూలు బస్సు



కారు చీకటిలో విద్యార్థులు

పుల్లంపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : ముందు వెళుతున్న లారీని ఓ ప్రైవేటు స్కూలుకు చెందిన బస్సు ఢీకొంది. వివరాల్లోకి వెళితే రైల్వేకోడూరుకు చెందిన ఓ ప్రైవేటు స్కూల్ బస్సు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు 60 మందికి పైగా విద్యార్థులతో సోమవారం ఉదయం కడపకు వెళ్లింది. గేమ్స్ ముగిసిన అనంతరం రాత్రి 8 గంటల సమయంలో రైల్వే కోడూరుకు వెళుతుండగా పుల్లంగేరు బ్రిడ్జిపై ముందు వెళుతున్న లారీ అకస్మాత్తుగా స్పీడు తగ్గించడంతో వెనుకనున్న స్కూలు వ్యాను ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసు కున్న స్థానికులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థు లను బ్రిడ్జిపై నుంచి పక్కకు తీసుకువచ్చారు. బస్సును కూడా తప్పించారు.

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

- 20 తులాల బంగారు, సోనీ కెమెరా స్వాధీనం
- ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, మార్చి10(ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లలో పగటిపూట చోరీలు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. సోమ వారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రైల్వేకోడూరు పట్టణంలోని ఓ ఇంట్లో 2024 అక్టోబరు నెల 8 న మధ్యాహ్నం ఓ చోరీ జరిగింది. ఈ కేసుకు సంబంధించి రైల్వే కోడూరు పోలీసులతో కలసి రాయచోటి సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తిరుపతి పట్టణంలోని ఓ ఇంట్లో నిందితుడు ఉన్నాడన్న సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించి, అంబేడ్కర్ కాలనీ, ఆటోనగర్‌కు చెందిన కచ్చిలేటి రమేశ్ కుమారుడు వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకొని, రూ.17 లక్షల విలువ చేసే 200 గ్రాముల బంగారు నగలతో పాటు ఒక సోనీ ఏ-7 కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉన్న నిందితుడు వెంకటేశ్వర్లుకు 35(3) బీఎన్‌ఎస్ఎస్ యాక్ట్ కింద నోటీసు ఇచ్చామన్నారు. ఇతను ఒక హత్య, హత్యాయత్నంతో పాటు 19 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడని తెలిపారు. నిందితుడి అరెస్టుకు కృషి చేసిన రాజంపేట ఏఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డే, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, రైల్వేకోడూరు సీఐ హేమ సుందర్, సీసీఎస్ సిబ్బంది రామకృష్ణారెడ్డి, నవీన్‌తోపాటు కోడూరు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

జీడితోట దగ్ధం

పెద్దతిప్పసముద్రం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఎండుగడ్డికి ఆకతాయిలు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి జీడితోట అగ్నికి ఆహుతెంది. బాధితుడు సుబ్రమణ్యం అందించిన సమాచారం మేరకు పెద్దతిప్పసముద్రం శివారులోని ఆంజనేయస్వామి ఆలయానికి సమీపంలోని బీడు భూముల్లో ఉన్న ఎండుగడ్డికి సోమవారం మధ్యాహ్నం ఆకతాయిలు నిప్పంటించారు. ఆ మంటలు పక్కనే ఉన్న జీడి తోటకు వ్యాపించడంతో అందులోని కాపుకొచ్చిన జీడి మొక్కలతోపాటు, మామిడి మొక్కలు, డ్రిప్ పైపులు కాలి బూడిదయ్యాయి. దీంతో సుమారు రూ.50 వేల ఆస్తి అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు తెలిపాడు.

రాయచోటి అల్లర్లపై అసెంబ్లీలో చర్చ

- హిందువులపై కేసులు అక్రమం
- బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి

రాయచోటి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా పేరుగాంచిన వీరభద్రస్వామి పార్వేట సందర్భంగా గత మంగళవారం జరిగిన అల్లర్లపై సోమవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. కర్నూలు జిల్లా అదోని బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఈ అంశంపై సభలో మాట్లాడుతూ 1300 సంవత్సరాల చరిత్ర ఉన్న వీరభద్రస్వామి పార్వేట యాత్ర భక్తుల ఆనందోత్సాహాల మధ్య జరుగుతుంది. ఈ యాత్ర రాయచోటిలోని ఠాణా సర్కిల్‌లోకి రాగానే అక్కడ ఉన్న మసీదులో నుంచి కొందరు అల్లరిమూకలు దాడి చేశాయి. వెంటనే అక్కడే ఉన్న పోలీసులు లాఠీచార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. ఊరేగింపులో ఉన్న భక్తుల మీద కూడా లాఠీచార్జ్ చేసి కేసులు పెట్టారు. అల్లరి మూకలు మీద కేవలం గొడవలు చేశారని కేసులు పెట్టారు. హిందూ భక్తుల మీద మాత్రం హత్యాయత్నం చేశారంటూ కేసులు నమోదు చేశారు. అర్బన్ పోలీసుస్టేషన్ ఎస్ఐ నరసింహారెడ్డి ఊరేగింపులో ఉన్న హిందూ భక్తులు జైశ్రీరామ్ అని నినాదాలు చేసినట్లు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో జైశ్రీరామ్ అనడానికి పోలీసుల అనుమతి కావాలా? హోంమంత్రి సమాధానం చెప్పాలి. ఆర్‌ఎస్ఎస్, వీహెచ్‌పీలకు చెందిన యువకులు పోలీసులు చెప్పినా వినకుండా రెచ్చగొట్టారు అని ఎస్ఐ చెప్పారని, అసలు ఎస్ఐకి ఆర్‌ఎస్ఎస్, వీహెచ్‌పీ అంటే అర్థం తెలుసా.? ఆర్‌ఎస్ఎస్, వీహెచ్‌పీ అంటే దేశం కోసం.. జాతి కోసం, ప్రజల కోసం నిరంతరం నిబద్ధతతో నిరంతరం పనిచేసే దేశ భక్త జాతీయవాద సంస్థలు. వీటి పట్ల చులకనగా ఎఫ్ఐఆర్‌లో పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాము. దేశ సరిహద్దులో సైనికులు ఉన్నట్లే.. దేశంలో ప్రతి గ్రామంలో ఆర్‌ఎస్ఎస్, వీహెచ్‌పీ కార్యకర్తలు ఉంటారు. వీళ్లను ఇంత చులకనగా చూడడం సరైంది కాదు. అల్లరి మూకల నుంచి హిందూ భక్తులను కాపాడలేని పోలీసులు.. తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరెవరినో సంతృప్తి పర్చడానికి మహిళల మీద.. భక్తుల మీద దాడి చేశారు. ఎవరిని బుజ్జగించడానికి హిందువులపైన కఠిన కేసులు పెడుతున్నారు. ఇటువంటి సంఘటనల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే అవకాశం ఉంది. ఎవరి నాయకత్వంలో అల్లరి మూకలు చెలరేగి పోతున్నాయో విచారించాలి. అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ఇటువంటి సంఘటనలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించాలి అని ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు.

తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి



సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు

రాజంపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : రాయచోటి వీరభద్రస్వామి ఉత్సవం సందర్భంగా జరిగిన సంఘటనలో తప్పుడు కేసులు పెట్టిన ఎస్ఐ, సీఐలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులునాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు తదితరులు సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి సంఘటనలో నిజా నిజాలు గ్రహించకుండా ఎటువంటి తప్పు చేయని వారిపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. పవిత్ర ఉత్సవాన్ని మరో వర్గంవారు అడ్డుకోవడం తగదన్నారు. అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయకుండా దేవుడి కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడం తగదన్నారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పెంచల్‌రెడ్డి, పెంచల్‌రాజు, నాగేశ్వరరావు, ఆదినారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ముస్లింలకు సబ్‌ప్లాన్ నిధులు' ఘనత చంద్రబాబుదే..

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మాట్లాడుతున్న షాజహాన్ బాషా

మదనపల్లెటౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ముస్లింల ఆర్థికాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ మైనారిటీలు పేరుకే నవాబులు, జాగీర్దార్లుగా ఉన్నారు. కానీ వారి వార్షిక ఆదాయం రూ.2లక్షలకు మించడం లేదన్నారు. అటువంటి మైనారిటీల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు రూ.5,434 కోట్లు మంజూరు చేశారన్నారు. మైనారిటి సబ్‌ప్లాన్ కోసం రూ. 2,512 కోట్లు మంజూరు చేశారన్నారు. జగన్ పాలనలో మైనారిటీలకు అన్యాయం చేశారన్నారు. మదనపల్లెలో రూ.2వేల కోట్ల విలువైన వక్ఫ్ భూములను కాపాడాలన్నారు. చిత్తూరు, పుంగనూరు, పలమనేరు ప్రాంతాల్లో వక్ఫ్ భూములను ప్రభుత్వం కాపాడాలన్నారు. మైనారిటీ విద్యార్థుల విదేశీ విద్య కోసం రూ.10 లక్షల చొప్పున చంద్రబాబు కేటాయించారని గుర్తుచేశారు. ఇమామ్, మౌజన్‌ల జీతాలను ఒకే సంతకంతో రూ.45 కోట్లు విడుదల చేసిన ఘన త చంద్రబాబుకే దక్కిందన్నారు. హజ్‌యాత్ర కోసం నిధులు సమకూర్చారని, ఉర్దూ అకాడమీ, మైనారిటీ కార్పొరేషన్ కోసం, నిధులు కేటాయించారన్నారు. క్రిస్టియన్ మైనారిటీల కోసం కూడా కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.

బాల్య వివాహం కేసులో ఆరుగురు అరెస్ట్



బాల్య వివాహం కేసు నిందితులను చూపుతున్న ఏఎస్పీ మనోజ్ హెగ్డే

రాజంపేట టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికను వివాహం చేసుకున్న యువకుడు బాలరాజు సురేంద్ర రాజుతో పాటు మరో వ్యక్తిని, నలుగురు మహిళలను అరెస్ట్ చేసినట్లు అడిషనల్ ఎస్పీ మనోజ్ హెగ్డే తెలియజేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెనగలూరు మండలం ఈటమాపురం గ్రామానికి చెందిన బాలరాజు సురేంద్రరాజు ఓ మైనర్ బాలిక ను వివాహం చేసుకున్నట్లు ఫిర్యాదు అందడంతో ఐసీడీఎస్ విశాలాక్షి విచారణ చేయగా అతను వివాహం చేసుకున్న యువతి మైనర్ అని, ఆమె ఇప్పుడు ఆమె 8 నెలల గర్భిణి అని తెలిపారు. దీంతో బాల్యవివాహాల నిరోధక చట్టం కింద వారిని రూరల్ సీఐ రమణ, పెనగలూరు ఎస్ఐ బి.రవిప్రకాష్‌రెడ్డి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. బాల్య వివాహాల చట్టం కింద పెళ్లి చేసిన వ్యక్తి, చేసుకున్న వ్యక్తి, పూజారి, పాల్గొన్న ప్రతిఒక్కరు శిక్షార్హులని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బూర్లపల్లె వాసి దుర్మరణం



రవితేజ (ఫైల్ ఫొటో)

పెద్దతిప్పసముద్రం మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం హోసకోట సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బూర్లపల్లెకు చెందిన ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎం. సుధాకర్ కుమారుడు రవితేజ (25) బెంగళూరులో ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు ఆదివారం తన స్నేహితులతో కలిసి కారులో గ్రామానికి వచ్చాడు. సోమవారం వేకువజామున కారులో బెంగళూరుకు బయలుదేరి వెళుతుండగా హోసకోట సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొంది. ర ఈ ప్రమాదంలో రవితేజ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. స్నేహితుల్లో ఒక్కరికి గాయాలు కాగా, మరో వ్యక్తి పరారయ్యాడు. కర్ణాటక పోలీసులు మృతదేహాన్ని హోసకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని కుటుం బ సభ్యులు తెలిపారు.

బైక్ ఢీకొని వృద్ధుడు మృతి




వృద్ధుడి మృతదేహం

ములకలచెరువు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం ములకల చెరువు వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...శ్రీ సత్య సాయి జిల్లా తకనల్లు మండలం చీకటిమానిపల్లెకు చెందిన ఆదినారాయణ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య ఉత్తమ్మ, కుమారుడు శివకృష్ణ ఉన్నాడు. కూలి పనుల నిమిత్తం ములకలచెరువుకు వచ్చాడు. సోమవారం స్థానిక షాదీమహల్ వద్ద ముంబాయి - చెన్నై జాతీయ రహదారి దాటుతుండగా మదనపల్లె నుంచి కదిరి వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నాళ్లీ... వివక్ష
ఆడపిల్లలకేదీ..రక్ష

● ప్రతి 1000 మంది బాలురకు 925 మందే బాలికలు
● జననాల రేటు 1.78కి పడిపోయిన వైనం



కడప కలెక్టరేట్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర సాంకేతిక రంగాలు పరిఢవిల్లుతున్న సమయంలోనూ ఆడపిల్లలపై వివక్ష తప్పడం లేదు. పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో మహిళలు సత్తా చాటుతున్నప్పటికీ ఆడపిల్లల పుట్టుకను స్వాగతించలేని దౌర్భాగ్య పరిస్థితి. ఆడపిల్లల పుట్టక ఆర్థిక భారమనే భావనతో మొగ్గ దశలో చిదిమేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ఇందుకు ప్రధానంగా స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు.. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు అబార్షన్లు చేస్తూ ఆడపిల్ల పుట్టుకను అడ్డంకుంటున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై వైద్యశాఖ ఎటూ తేల్చలేకుంది. ప్రతి 1000 మంది బాలురకు ధీటుగా 1000 మంది ఆడపిల్లలు ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. ఆ లక్ష్యం నేరవేర్చే క్రమంలో వైద్యశాఖ, ఐసీడీఎస్, స్వచ్ఛంధ సంస్థలు, పోలీసు, రెవె న్యూ శాఖలు ఆడపిల్లలను రక్షించుకునేందుకు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ సమావేశాలతో నిరంతరం కాపు కాస్తున్నాయి. కానీ ఆడపిల్లల శాతం ఎక్కడ తగ్గుతోందో లెక్కలు తేల్చలేని పరిస్థితి.

జిల్లాలో పరిస్థితులు చూస్తే ప్రతి 1000 మంది పురుషులకు 925 మంది మహిళలు ఉన్నారు. ఇదీ ఈ నాటి లెక్కకానే కాదు. 2001 నుంచి 2024 వరకు జరిగిన సెన్సస్‌ను పరిశీలిస్తే ఆడపిల్లల శాతం పెరుగుదల శూన్యమనే చెప్పాలి. మరో పక్క జిల్లాలో ఆడపిల్లల జననాలు తగ్గుతున్నాయనే విషయం కేంద్రం గుర్తించింది. 2015 లోనే మోదీ సర్కారు ఆడపిల్లలను బతికిద్దాం... చదివిద్దాం అనే నినాదంతో బాలికా సంరక్షణకు పాటుపడుతున్నా బాలికల శాతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండడం శోచనీయం. వైద్యశాఖ లెక్కల్లో ఆడపిల్లలతో పాటు జననాలు కూడా తగ్గుతుండడం ప్రభుత్వాలను కలవరపడుతున్నాయి. సగటు కుటుంబంలో ఇద్దరు బిడ్డలకు తక్కువ కాకూడదనే లెక్కలు తారుమారై జననాల రేటు కూడా 1.78 శాతంకి పడిపోయింది. ఇది కూడా ఆడపిల్లల శాతం తగ్గడానికి కారణాలంటున్నారు.

అవగాహన పెరగాలి

ఆడపిల్లల శాతం పెంచడం అందరీ బాధ్యత. ఒక్క వైద్యశాఖతో లక్ష్యాలు సాధించడం కష్టం. ఆడపిల్లల తల్లిదండ్రులను ఫెసిలిటీ పోగ్రామ్ ద్వారా సత్కరిస్తున్నాం. ఆడ మగ సమానమనే విష యంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉంది. లేట్ మ్యారేజీల వల్ల కూడా జననాల వృద్ధి రేటు జిల్లాలో పడిపోయింది. సగటు కుటు ంబంలో ఇద్దరు ఉండాల్సిన బిడ్డలు ఇప్పుడు 1.78కు పడిపోయింది. గర్భంలో పిండం పడిన నాటి నుంచి కాన్పు అయ్యేంత వరకు ప్రభుత్వం అన్ని వైద్య సేవలు ఉచితంగా అందిస్తుంది. ఆర్థిక సాయంతో పాటు తల్లీ బిడ్డ సంరక్షణ బాధ్యతను భరిస్తోం ది. గర్భిణులు కాన్పులు ప్రభుత్వాసుపత్రుల్లో చేసుకోవాలి.

-డాక్టర్ నాగరాజు, డీఎంహెచ్ఓ

ఆర్ఎంపీల నిర్వాకంతో...

ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపీలు పల్లె వైద్యంలో పాతుకుపోయారు. జిల్లాలోని 51 పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రుల్లో వైద్యుల సంఖ్య 200కు మించదు. కానీ ఆర్ఎంపీలు మాత్రం సందుకొక ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తూ.. కాన్పులు, అబార్షన్లు చేసేంత వరకు ఎదిగి పోయారు. వీరి నిర్వాకంతో ఆడపిల్లల జనభాకు కత్తెర పడుతోందనే విమర్శలున్నాయి. దీంతో జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జననాలతో పాటు ఆడపిల్లల పుట్టుకలు గణాంకాల్లో నమోదు జరగడం లేదనే వాదన ఉంది. ఇటీవల అక్కాయపల్లిలో ఓ ఆర్ఎంపీ అబార్షన్లు చేస్తున్న నిర్వాకం గుట్టురట్టయ్యింది.

డెకాయి కేసులు నామమాత్రమే...

జిల్లాలో ఆడపిల్లలు తగ్గుతున్నారంటూ గగ్గోలు పెట్టే వైద్యశాఖ స్కానింగ్ సెంటర్లపై పెద్దగా నిఘా పెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. దశాబ్దకాలం కిందట లింగనిర్ధారణ పరీక్షల్లో ఉమ్మడి జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ఉండే స్కానింగ్ సెంటర్లు పదో పరకకో ఆశపడి ఆడపిల్ల పుట్టుకను అడ్డుకున్నారనేది నగ్నసత్యం. ఇపుడు జిల్లాలో 157 స్కానింగ్ సెంటర్లు ఉన్నా వాటిపై తనిఖీలన్నీ మొక్కుబడే అంటారు. తాజాగా అన్నమయ్య, ప్రకాశం జిల్లాలో లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై డెకాయి ఆపరేషన్లు చేసి సెంటర్లను సీజ్ చేసి అక్కడి అధికారులు కేసులు పెట్టారు. మన జిల్లాలో డెకాయి ఆపరేషన్లు నెలకు 5-10 సెంటర్లలో చేయడమే తప్ప ఏళ్ల గడుస్తున్నా ఒక్కటంటే ఒక్క కేసు నమోదు కాలేదు. దీనిపై ఉన్నతాధికారులు వైద్యశాఖను ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉంది.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి : జేసీ



ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేస్తుందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి మండలానికి చెందిన నాగరాజునాయక్ తాను వికలాంగుడినని మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మంజూరు చేయాలని, రాయచోటి మండలానికి చెందిన అబ్దుల్ సత్తార్ రైతు భరోసా నగదు అందడం లేదని, శేషాద్రినాయుడు తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు, ఎస్‌డీసీ రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేలా భరోసా కల్పించండి



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటి టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులపై చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని జిల్లాలోని పోలీసు అధికారులను ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించిన ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితుల సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఫిర్యాదులను స్వీకరించడంలో పోలీసులు ఎటువంటి జాప్యం చేయకూడదని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని బాధితులు వారి పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో గానీ, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చునని ఎస్పీ సూచించారు.

మార్చి 31 వరకు కేసీకి నీటిని విడుదల చేయాలి

చాపాడు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కేసీ కెనాల్, చాపాడు కాలువలకు ఈనెల 31 వరకు సాగునీటిని విడుదల చేయాలని కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ ద్వార్శల గురివిరెడ్డి అధికారులను కోరారు. కేసీకెనాల్ నంద్యాల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రతాప్‌కు సోమవారం ఆయన వినతి పత్రం పంపించారు. కేసీకెనాల్‌కు ఉపకాలువలు అయిన చాపాడుచానెల్, ఏటూరు కాలువ, కొండపేట కాలువల పరిధిలో సాగు చేసిన వరి, పసుపు, మిరప, మినుము, ఇతర పైర్లు ఎండిపోతున్నాయన్నారు.

కల్వర్టును ఢీకొన్న కారు.. ఇరువురికి గాయాలు

రామాపురం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని బండపల్లి టోల్‌గేటుకు సమీపంలో సోమ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైనట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి పట్టణానికి చెందిన కొండా వనజ, భర్త నాగిరెడ్డి కడప నుంచి ఏపీ ఎల్‌జెడ్ 7610 నెంబరు గల కారులో రాయచోటికి వస్తున్నారని, బండ పల్లి టోల్‌గేట్ వద్దకు రాగానే కారు వేగంగా వచ్చి కల్వర్టును ఢీకొని కాలువలో బోల్తాపడిందన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

సీకేదిన్నె, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కిందపడి వెన్నముక దెబ్బతినడంతో ఓ మహిళ తీవ్ర మనస్థాపానికి గురై విష ద్రావణం తాగి ఆత్మ హతాయత్నానికి పాల్పడింది. ఆమె చికిత్స పొందు తూ సోమవారం మృతి చెందింది. ఎస్ఐ కొండారెడ్డి వివరాల మేరకు... మండలంలోని గోపాలపురానికి చెందిన గజ్జెల నారాయణరెడ్డి భార్య గజ్జెల యశోధ కిందపడటంతో వెన్నముక దెబ్బతింది. దీంతో ఆమెకు కడపలోని ఓ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. అనంతరం ఆమె నొప్పి భరించలేక బాధపడుతూ ఉండేది. దీంతో మనస్థాపానికి గురైన ఈనెల 8వ తేదీ రాత్రి విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గుర్తించిన కుటుంబ సభ్యులు కడపలో చికిత్స అందించగా కోలుకోకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఆమె కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దారి విషయమై ఘర్షణ..
నిమ్మచెట్ల నరికివేత



దారికి అడ్డంగా వేసిన మట్టికట్ట

పెండ్లిమర్రి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పరాజుపల్లె గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య దారి విషయమై సోమవారం ఘర్షణ పడి నిమ్మచెట్లను నరికివేశారు. వివరాల్లోకి వెళితే.. నందిమండలం రెవిన్యూ పొలంలో గంగిరెడ్డి, మనోహర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి అనే ముగ్గురు అన్నదమ్ములకు తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఆస్తి ఉంది. ఈ పొలంలో దారి విషయమై గొడవపడి మనోహర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ పొలంలో సాగులో ఉన్న నిమ్మ, వేపచెట్లను తన ఇద్దరు అన్నదమ్ములు నరికి వేశారని, అలాగే నన్ను, నా భార్యను నానా దుర్భాషలాడి కొట్టారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పరిశీలించి.. కేసు నమోదు చేసి విచారణ చేస్తునట్లు తెలిపారు.

వ్యవసాయ మోటర్ల వైర్లు చోరీ

చెన్నూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బలసింగాయపల్లె పరిధి లోని కైలాసగిరికోనకు వెళ్లే దారిలో వ్యవసాయ మోటర్లకు సంబంధించిన వైర్లను ఆదివారం రాత్రి దొంగలు చోరీ చేశారు. దీని విలువ రూ.25వేల వరకు ఉంటుందని మోటర్ల యజమానులు లేవాకు రాము, లేవాకు రవి తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో వైర్లు చోరీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

గజ వాహనంపై లక్ష్మీనరసింహుడు

● వైభవంగా ఊంజల్ సేవ



గజవాహనంపై కొలువుదీరిన లక్ష్మీనరసింహుడు

గుర్రంకొండ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తరిగొండలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారు గజ వాహనంపై భక్తులను కరుణించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయాన్నే స్వామి వారిని మేల్కొలిపి ఆలయశుద్ధి, తోమాల సేవ, అర్చన, పంచామృతాలతో అభిషేకాల అనంతరం ఉత్సవ మూర్తులను తిరుచ్చి వాహనంలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. సాయంత్రం స్వామి వారికి ఊంజల్ సేవను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి స్వామి వారు గజవాహనంపై భక్తులకు దర్శమిచ్చారు. గజవాహనంపై ఆశీనులైన స్వామి వారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా వచ్చారు. స్వామి వారి వాహనం ముందు మహిళలు దీలు మోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

నేడు కల్యాణోత్సవం....

నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవాన్ని టీటీడీ వేద పండితులు కన్నులపండువలా నిర్వహించనున్నారు. అనంతరం విశేష అలంకరుడైన స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

బాలుడి హత్యకేసుపై సీఐడీ విచారణ



వెంగళాయపల్లెలో ప్రజలను విచారిస్తున్న సీఐడీ ఎస్పీ చక్రవర్తి

ప్రొద్దుటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): రాజుపాళెం మండలం వెంగళాయపల్లెలో 2021లో హత్యకు గురైన తనుష్‌రెడ్డి అనే బాలుడి హత్య కేసుకు సంబంధించి సీఐడీ ఎస్పీ చక్రవర్తి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ హత్యకేసులో అప్పటి పోలీసులు కేవలం సైదుగాళ్ల పెద్ద దస్తగిరి అనే ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసు నుంచి అసలు సూత్ర దారులను తప్పించి తమ కుటుంబానికి పోలీసులు అన్యాయం చేశారని బాలుడి తండ్రి సంజీవరెడ్డి సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం వెంగళాయపల్లెలో బాలుడి హత్యకు సంబంధించి గ్రామ ప్రజలను సీఐడీ అధికారులు బహిరంగంగా విచారించారు. అదృశ్యమైన బాలుడి శవం బయటపడ్డ బావి పరసరాలను ఎస్పీ చక్రవర్తి స్వయంగా పరిశీలించారు. పోలీసుస్టేషన్‌లో రికార్డు లను తనిఖీ చేశారు. అలాగే బాలుడు అదృశ్యమైన దగ్గరి నుంచి బావిలో శవమైతేలిన వరకు జరిగిన ఘటనలను తనుష్‌రెడ్డి తండ్రి సంజీవరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఈవిచారణకు ఎస్పీ చక్రవర్తితో పాటు సీఐ డీ డీఎస్పీ రసూల్ సాహెబ్, సీఐ రంగస్వామి, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, రూరల్ సీఐ మద్దిలేటి, రాజుపాళెం ఎస్ఐ కత్తి వెంకట రమణలు ఉన్నారు.

ఖాజీపేటలో పేలనున్న ఐపీ బాంబు?

● రూ.కోటికి పైగా అప్పులు చేసి పరార్

ఖాజీపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఖాజీపేటలో ఓ దుకాణదారుడు మాయమాటలతో జనాన్ని మోసం చేసి కోటికిపైగా అప్పులు చేసి పారిపోయినట్లు తెలుస్తోంది. ఖాజీపేట పాత బ్యాంకు పక్కన మూడు సంవత్సరాల క్రితం అనంతపురం జిల్లా నుంచి వచ్చిన ఓ వ్యక్తి కిరాణా దుకాణాన్ని పెట్టి వ్యాపారం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో అతను ఇక్కడే పెళ్లి కూడా చేసుకున్నాడు. అతడు అందరికీ నమ్మకంగా ఉండటంతో వ్యాపారానికి డబ్బులు కావాలని అడగగానే చాలామంది డబ్బులు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఆ వ్యక్తి రెండు సంవత్సరాల్లో కోటికిపైగా అప్పు చేసినట్లు తెలుస్తోంది. నాలుగు రోజులుగా దుకాణం తెరవకపోవడంతో పాటు సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో రుణదాతలు ఐపీ భయంతో భయపడుతూ ఈ విషయంపై చర్చించుకుంటున్నారు. అప్పులు తీసుకున్న వారికి అధిక వడ్డీ ఇస్తుండటంతో కొంతమంది మోసపోయారు. కొన్ని సంవత్సరాల క్రితం ఇక్కడే వేరే జిల్లాకు చెందిన వ్యక్తి ఐపీ పెట్టి పారిపోవడంతో ప్రస్తుతం అలాగే జరుగుతుందేమోనన్న ఆందోళనలో అప్పులు ఇచ్చిన వారు ఉన్నారు.

నిద్రావస్థలో... నిఘా నేత్రాలు

● కడప నగరంలో పనిచేయని సీసీ కెమెరాలు
● ఏర్పాటుకు పోలీసుల కసరత్తు



వన్‌టౌన్ సర్కిల్‌లో గతంలో పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

కడప క్రైం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం.. నేరాలు అదుపు, నిందితుల వేటలో నిఘా నేత్రాలది కీలకపాత్ర. అలాంటి సీసీ కెమెరాలు ప్రస్తుతం నగరంలో నిద్రావస్థలో ఉన్నాయి. ఫలితంగా నేరాలు జరిగినప్పుడు పోలీసులు నిందితులను గుర్తించలేకపోతున్నారు. వివరాలిలా...

కడప నగరంలో 2017లో కమాండెంట్ కంట్రోల్ వ్యవస్థ ఏర్పాటు చేసి 270కి పైగా కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పైనున్న మానిటర్ ద్వారా పర్యవేక్షిస్తుండేవారు. ఏదైనా చిన్న చిన్న సమస్య జరిగినా నిమిషాల్లో అక్కడకి బ్లూకోల్ట్ సిబ్బందిని పంపించి నేరాలు అదుపు చేసేందుకు ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయి. అలాగే చోరీ కేసులు, ఘర్షణలు, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులను సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా పోలీసులు ఛేదించారు. అయితే గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నగరంలో ఉన్న సీసీ కెమెరాలను తొలగించారు. ఇప్పుడు వాటిని ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రధాన సర్కిళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతా లు, చైన్‌స్నాచింగ్ లాంటి ఘటనలు జరిగే ప్రాంతాలను గుర్తించి 400కు పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

కడప నగరంలో 275కు పైగా కెమెరాలు పనిచేస్తుండేవి. ప్రస్తుతం 13 మాత్రమే పనిచేస్తున్నాయి. అవి కూడా కొన్ని సర్కిళ్లతో పాటు రోడ్డు విస్తరణ జరగని ప్రాంతాల్లోనే ఈ సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. ఇర్కాన్ సర్కిల్ నుంచి సాక్షి సర్కిల్, సాక్షి సర్కిల్ నుంచి ఊటుకూరు సర్కిల్, ఊటుకూరు సర్కిల్ నుంచి బీవీసీ సర్కిల్ మీదుగా నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఈ సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసి మొత్తం కేబుల్ కనెక్షన్ ద్వారా వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి అక్కడ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ వస్తున్నారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో సీసీ కెమెరాలకు ఉన్న కేబుల్ వైర్లు కట్ చేశారు. దీంతో సీసీ కెమెరాల కంటే కేబుల్ ఖర్చు ఎక్కువ వస్తుంది. దీంతో పోలీసులు దాతల సహకారంతో పునఃనిర్మించేందుకు చర్యలు చేపడుతున్నారు.



వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీసీ ఫుటేజీల మానిటరింగ్ సిస్టం

400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నాం

కడప నగరంతో పాటు నేర నియంత్రణ కోసం ప్రధాన జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సీసీ కెమెరాల విషయమై ఎస్పీ అశోక్‌కుమార్ నగర కమిషనర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని.. త్వరలో అందరి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం.

-వెంకటేశ్వర్లు, కడప డీఎస్పీ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PLOT FOR SALE
తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్ వెనుక, తిమ్మినాయుడు పాళ్యం నందు సైజు 50x58 నార్త్ ఈస్ట్ కార్నర్ 81 అంకణముల ప్లాట్ అమ్మబడును. సంప్ర. : 9177067141
AJT - 5109

తుడా అప్రూవల్ ప్లాట్స్
తిరుపతి టు చెన్నై హైవే 6 లైన్స్‌కి అతి దగ్గరలో తుడా ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్రదించగలరు. 93963 29505
AJT - 200772

PLOT FOR SALE
తిరుపతికి దగ్గర తక్షణమే ఇంటి నిర్మాణానికి అనువైన TUDA Approval పొందిన Venture లో ప్లాట్లు తక్కువ ధరకే అందుబాటులో కలదు. 8247075857, 9494392069
AJT - 5103

WANTED
ఆటో డ్రైవర్ కావలెను. డ్యూటీ టైమ్ 6.00 AM to 6.00 P.M. జీతం : 15,000/-. సోము రెంట్ మెటీరియల్స్, తిరుపతి. సెల్ : 97053 61277
AJT - 5110

PLOTS FOR SALE
42 నెలల సులభ వాయిదా పద్ధతిలో ప్లాట్లు అమ్మకానికి కలవు, 0% వడ్డీ, తిరుపతి IIT & IISER కి సమీపంలో స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర: 90006 37999, 88015 01376.
AJT - 5097

WANTED
Wanted Tele Callers, Office Managers, Marketing Officers, Salary 12K-25K PM + Incentives, RKC Group:9000637999, 8801501376
AJT - 5096

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, ట్రేడింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 226961

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఉపాధి మస్టర్లు ఇవ్వలేదని ఫిర్యాదు


ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

నిమ్మనపల్లి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి మస్టర్లను కూలీలకు ఇవ్వలేదని ముష్టూరు ఉపాధి కూలీలు సోమవారం ఎంపీడీవో పరమేశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ముష్టూరు గ్రామంలో దాదాపు 2 వారాలకు పైగా ఉపాధి పనులకు వెళుతున్నా సంబంధిత ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ పద్మావతిలు తమకు మస్టర్లను ఇవ్వడం లేదని తెలిపారు. ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఆదివారం సాయంత్రం పారేసువారిపల్లికు చెందిన దాదాపు 20 మంది ఉపాధి కూలీ మహిళలు స్థానిక ఎమ్మెల్యే షాజహన్‌బాషాకు సదరు విషయమై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కూలీలు, వెంకటరమణ, రెడ్డెప్ప, నాగరత్న, రమణమ్మ, రెడ్డిరాణి, వరలక్ష్మి, చంద్రకళ, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

షెడ్యూలు

Chittoor District., Tirupati (R.D) Commercial area- No.9 Akkarampalli group- Konka Chennayagunta revenue village- the property situate in S.No. 165/2, as per ROR records S.No. 165/2B to an extent of Ac.0.19cents (by excluding Ac.0.56cents to lay 100 feet master plan road), **within the following boundaries: East:** 22 feet width road, **West:** the land given to Kapagunta Swetha, **North:** the land sold to K. Narasimhulu and K. Venkatesh Chetty **South:** newly formed 100 feet width master plan road and railway land Within the above boundaries **East-west:** 127 feet or 38.725 meters, **North-South:** 35 feet 2 inches or 10.723 meters, in total 4465.32 sq. feet or 496.14 sq. yards or 124.03 ankanams - near to D.No: 22-5-45

యం. భవాని శంకర్
న్యాయవాది,పీలేరు-517214

నూతన కార్యవర్గం ఎన్నిక

కలకడ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండల వీఆర్‌ఓల సంఘం నూతన కార్యవర్గాన్ని తహసీల్దార్ ఫణికుమార్, ఏఎస్ఓ రెడ్డెప్ప నాయుడుల ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పి.రామక్రిష్ణ, అధ్యక్షుడిగా మహ్మద్‌బాషా, ఉపాధ్యక్షుడిగా యర్రయ్య, కార్యదర్శులుగా దొరస్వామి, చరిత, కోశాధికారిగా అనంత్‌రాజులు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా పలువురు నియమితులయ్యారు.

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (APVVP)
జిల్లా వైద్యశాలల సేవల సమన్వయాధికారి వారి కార్యాలయం, పూర్వ చిత్తూరు జిల్లా

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్), పూర్వ చిత్తూరు జిల్లా పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఖాళీగా ఉన్న పారా మెడికల్ ఇతర పోస్టులకు 26 ఖాళీలు కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులను 10.03.2025 నుండి 15.03.2025 సాయంత్రం 05.00 గంటల వరకు ఆహ్వానించడమైనది. పూర్తి వివరాలకు చిత్తూరు వెబ్‌సైట్: https://chittoor.ap.gov.in నుండి పరిశీలించగలరు.

సం/- జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి (మెంబర్ కన్వీనర్ DCHS), చిత్తూరు.
సం/- కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ & ఛైర్మన్ జిల్లా సెలక్షను కమిటీ చిత్తూరు

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేదీ: 20.03.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్‌నం.1-5-164, 1వ అంతస్తు, బర్మాస్ట్రీట్,మదనపల్లి,అన్నమయ్య జిల్లా-517325

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
MNDPLPJ2409300003	M LAKSHMI DEVI	PUNGAPJ2409110001	M BHASKAR
PUNGAPJ2409280001	G KAMALAMMA	PUNGAPJ2409110002	M BHASKAR
MNDPLPJ2409160001	B CHINNA NARASIMAULU	PUNGAPJ2409110003	GODDILLA SADEEP KUMAR
PILERPJ2409160003	D VENKATA SUBBIAH		

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ B.DATTA PRAVEEN ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.
తేది: 11.03.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : మదనపల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేదీ: 20.03.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్‌నం.2-164, 1వ అంతస్తు, చిట్వేల్ రోడ్,చలపతి కాంప్లెక్స్,రాజంపేట,అన్నమయ్య జిల్లా-516115

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
CHTWLPJ2409210005	AVULA SUNITHA	CHTWLPJ2409040002	EDIKA MURALI
CHTWLPJ2409190003	SREENUVASULU P PENEGALURU		

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.
తేది: 11.03.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : రాజంపేట శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank
రాయచోటి-II (13194) బ్రాంచ్ ట్రంక్ రోడ్, రాయచోటి, అన్నమయ్య జిల్లా, ఏపీ-516269

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత(లు): (1). మురికినాటి రామమోహన్ రెడ్డి, తండ్రి: ఎమ్ చలమారెడ్డి, డి నెం.25/46-1, [illegible] (2). మురికినాటి ధన కుమారి, [illegible]

[illegible]

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం లోన్ తేది	03-03-2025 నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
మార్టిగేజ్ లోన్ అకౌంట్ నెం. 3194783000070	రూ.14,00,000/- 23-11-2015	రూ.7,72,465.49 మరియు 03-03-2025 నాటి	11.85% Plus 2% Penal Interest

[illegible]

తేది: 03-03-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాయచోటి కెనరా బ్యాంక్

నకిలీ పట్టాలను రద్దు చేయండి

● సబ్‌కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు


ప్రజల అర్జీలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లెటౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం సీటీఎం-2 గ్రామం సర్వేనెంబరు 779/2లో ఫేక్ ఇంటి పట్టాలు వున్నాయి. వీటికి ఆధారాలు ఇస్తాను, రెవెన్యూ అధికారులు విచారించి వాటిని రద్దు చేయాలని మిట్టపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన పేదలు చాలా మంది వున్నా, అనర్హులకు ఇంటి పట్టాలు ఇచ్చారని, అలాగే పాత తహసీల్దార్ ఫోర్జరీ సంతకాలతో నకిలీ ఇంటి పట్టాలు సృష్టించారని భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి అతని వద్ద వున్న ఆధారాలను సబ్‌కలెక్టర్‌కు చూపించారు. బసినికొండ గ్రామంలో సర్వేనెంబరు 703, 685లో కుంట పొరంబోకు భూమిని కొందరు ఆక్రమించుకుని వంకలు పూడ్చివేశారని, దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని బసినికొండ ప్రజలు సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులపై వారం రోజుల్లో విచారించి సమాధానాలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని సంబంధిత ప్రభుత్వశాఖ అధికారులను సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

ఎస్సీలమని ఇబ్బంది పెడుతున్నారు

● జేసీకి గ్రామస్థుల ఫిర్యాదు


పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఎస్సీలు

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం పొన్నేటిపాలెం గ్రామం పనసమాకులపల్లె ఎస్సీ కాలనీకి చెందిన వారిని అగ్రకులస్తులు తమ గ్రామంలోకి రావద్దని ఇబ్బంది పెడుతున్నారని సోమవారం జాయింట్ కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... వినాయకచవితి పండుగ నిమజ్జనం సందర్భంగా అదే గ్రామానికి చెందిన కొంతమంది అగ్రకులస్తులు ఎస్సీ వారిపై దాడికి పాల్పడ్డారని వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. ఈ విషయాన్ని అగ్రకులానికి చెందిన వారు సీరియస్‌గా తీసుకుని ఎస్సీ కులాలకు చెందిన వారు ఎవరు కూడా ఈ గ్రామంలో ఉండటానికి వీలు లేదని హుకుం జారీ చేశారన్నారు. ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదే విషయం మదనపల్లె ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదని వారు పేర్కొన్నారు. మా ఊరి వీఆర్వో కూడా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. గ్రామంలో దాదాపు 18 ఎస్సీ కుటుంబాల వారు ఉన్నామని, మాకు భూములు ఏమీ లేవని మేము అగ్రకులాలకు చెందిన వారి భూములు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ విషయం జరిగిన తర్వాత అగ్రకులస్తులు మా పొలాల్లోకి రావద్దు అంటూ తమను ఇబ్బందులు పెడుతున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగి వెళ్లిపోయారు.

ఈ విషయమై పొన్నేటిపాలెం వీఆర్వో నారాయణ మాట్లాడుతూ ఎస్సీలను గ్రామ బహిష్కరణ చేశారనడంలో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. నాది సొంత ఊరు కూడా కాదని, అక్కడ నా ఉద్యోగ బాధ్యత మాత్రమే నెరవేరుస్తున్నానని తెలిపారు. ఎస్సీలు, అగ్రవర్ణాల వారి మధ్య ఉన్న విభేదాలను అధికారులు, సిబ్బందిపై రుద్దడం సరికాదన్నారు. ఎస్సీలను గ్రామ బహిష్కరణ చేసే అంత పని ఇక్కడ జరగలేదన్నారు. వినాయకచవితి రోజు జరిగిన సంఘటన తర్వాత కూడా అందరూ కలిసిమెలసి ఉన్నారని ఆయన తెలిపారు.

జాతీయ ఐపీ యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ తదితరులు

కురబలకోట, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 21, 22న రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ ఐపీ యాత్ర పోస్టర్లను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ఎన్.ద్వారకనాథ్, ప్రిన్సిపల్ యువరాజ్, డీన్ తులసీరామ్‌నాయుడు, అసోసియేట్ డీన్ శివయ్య తదితరులు ఆవిష్కరించారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేథో సంపత్తి భవిష్యత్‌ను ఎలా రూపొందిస్తుందో అన్వేషించడానికి ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు సృజనాత్మక రచనలను రక్షించడం, సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కాగా వర్క్‌షాప్‌లో భౌగోళిక సూచికలు, ట్రేడ్ మార్క్‌లు, కాపీరైట్స్, పేటెంట్లతో సహా మేథోసంపత్తి హక్కుల కీలక అంశాలను నిపుణులు తెలియజేస్తారన్నారు. అలాగే టెక్నాలజీ ఫోకస్‌లో అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించే అవకాశాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. పరిశోధకులు, విద్యావేత్తలు, వ్యవస్థాపకులు చట్టపరమైన సలహాదారులు, ఇంక్యుబేషన్ మేనేజర్లకు ప్రయోజనం చేకూర్చేలా వర్క్‌షాప్‌ను నిర్వహిస్తారన్నారు. కాగా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు ఎటువంటి రుసుం అవసరం లేదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9848360295, 8712655132, 8712655138లను సంప్రదించాలని కోరారు.

ముస్లింలకు సెహరీ ఏర్పాటు

పీలేరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉండే వారి కోసం తమ మసీదులో సెహరీ ఏర్పాటు చేసినట్లు పీలేరులోని అక్సా మసీదు కమిటీ సభ్యులు ఆతిఖా షఫీ తెలిపారు. నిరుద్యోగులు, అవివాహితులు, బయటి ప్రాంతాలకు చెందిన వారు, కార్మికులు, ప్రయాణికులు, విద్యార్థినుల కోసం ఈ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రంజాన్ మాసంలో ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచి సెహరీ అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పీలేరు-తిరుపతి మార్గంలోని ఆయిల్ సీడ్స్ ఆవరణలో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లోకేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో 50 సీట్లు, 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 31వ తేదీలోపు ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అన్ని తరగతుల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలియజేశారు.

మహిళా ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తాం

మదనపల్లెటౌన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి శివరామ్, కోశాధికారి ఉమాశంకర్, మల్లికార్జున, వరలక్ష్మి, పద్మజ, సంధ్య, చాముండేశ్వరి, శోభ, షబానా, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు హాస్టల్ సౌకర్యం


మాట్లాడుతున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి

పెద్దతిప్ప సముద్రం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదర్శ పాఠశాలలో సీటు సాధించి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే విద్యార్థినులకు ప్రభుత్వం హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ శివకుమారి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి చేరే విద్యార్థినులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తరగతి నుంచి 25 మంది చొప్పున మొత్తం 100 మందికి హాస్టల్‌లో అవకాశం కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుల అరెస్ట్


బెల్ట్‌షాపు నిర్వాహకుల అరెస్ట్ చూపుతున్న ఎస్ఐ

కురబలకోట, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఇరువురు బెల్ట్‌షాపు నిర్వాహకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని కంటేవారిపల్లెకు చెందిన వెంకటరమణ, సుబ్రమణ్యంలు అంగళ్లులోని రెండు వేర్వేరు మద్యం దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తుండేవారు. దీంతో సమాచారం అందుకున్న ఎస్ఐ దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా బెల్ట్‌షాపు నిర్వాహకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా మద్యం విక్రయించిన మద్యంషాపు దుకాణ యజమానులపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

హిందూ సంస్థలపై కేసులను తొలగించాలి : వీహెచ్‌పీ


మదనపల్లెలో నిరసన ర్యాలీ చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

మదనపల్లెటౌన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): రాయచోటిలో వీరభద్రస్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలో హిందూ సంస్థలపై పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం అన్యాయమని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, కార్యదర్శి సురేష్‌లు ఖండించారు. సోమవారం స్థానిక చిత్తూరు బస్టాండు నుంచి సబ్‌కలెక్టరేట్ వరకు వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్రస్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా జరిగిన దాడిలో బాధితులపైనే పోలీసులు కేసులు పెట్టడం శోచనీయమన్నారు. వెంటనే ఈ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అఖండ నవభారత్ నిర్మాణ్ అధ్యక్షుడు నారదరెడ్డి మాట్లాడుతూ రాయచోటి ఘటనలో అతిగా ప్రవర్తించిన పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర సభ్యుడు చింతపర్తి మహేష్, బీజేపీ నాయకులు భగవాన్, బండి ఆనంద్, ఆకుల కృష్ణమూర్తి, జర్మన్ రాజు, బాలాజి, మహేష్, పెద్దసంఖ్యలో వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

చాందినీ బండ్లకు డీజే అనుమతి లేదు

● సీఐ ప్రసాద్‌బాబు

గుర్రంకొండ, మార్చి 10(ఆంధ్రజ్యోతి): తరిగొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ, రథోత్సవం రోజున భక్తులు మొక్కుబడి నిమిత్తం నిర్వహించే చాందినీబండ్లు, అన్నం బండ్లకు ఎటువంటి డీజే సిస్టమ్ పెట్టరాదని వాల్మీకీపురం సీఐ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో చాందినీ బండ్ల వద్ద డీజేకి అనుమతి లేదని స్పష్టం చేశారు. బండ్ల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు చోటులేదన్నారు. పోలీసుల నియమాలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. చాందినీ బండ్లకు పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

నాటుసారా రహితంగా తీర్చిదిద్దుతాం


తుమ్మలతాండా ప్రజలతో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ

మదనపల్లెటౌన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం-2 పథకంలో నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదామని ఎక్సైజ్ సీఐ భీమలింగ పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె మండలం తుమ్మలతాండాల్లో నవోదయం-2 పథకంపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటుసారా సేవిస్తే ప్రాణాలకే ప్రమాదముందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా తయారీ, రవాణా, విక్రయాలను నిషేధించిందన్నారు. నాటుసారా కేసుల్లో మూడు సార్లు పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంకిశెట్టిపల్లె సర్పంచ్ శరత్, పంచాయతీ కార్యదర్శి మంజులు, వీఆర్వో సంధ్య, ఎక్సైజ్ ఎస్ఐ జబీవుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

15 నుంచి కనుమలో గంగమ్మ జాతర

మదనపల్లెఅర్బన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం, బసినికొండ గ్రామం, పుంగనూరు రోడ్డులో వెలసిన కనుమలో గంగమ్మ ఆలయంలో ఈ నెల 15, 16 తేదీల్లో తిరుణాల నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సోమవారం స్థానిక ఆలయంలో దేవదాయశాఖ అధికారులతో కలిసి గ్రామస్థులు కనుమలో గంగమ్మ జాతర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ శనివారం రాత్రి తిరుణాల, ఆదివారం పగలు తిరుణాల నిర్వహిస్తామన్నారు. రాత్రి తిరుణాల్లో చాందినీ బండ్లు, కీలుగుర్రాలు, బళ్లారి డ్రమ్స్ గిరిగలు, చెక్కభజనలతో తిరుణాల అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు సీతక యుగంధర్, మండి వెంకటరమణ, గురుమూర్తి, కార్తీక్, నక్కింటి నారాయణ, తిరువీధి మురహరి, విక్రమ్, ప్రసాద్, ఆలయ పూజారి వెంకటరమణ, దేవాదాయశాఖ సిబ్బంది అంకన్న, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే


విద్యార్థులకు జ్ఞాపికలు అందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

మదనపల్లె అర్బన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సొసైటీ కాలనీలోని విజయ భారతి హైస్కూల్‌లో సోమవారం ఘనంగా గ్యాడ్యుయేషన్ డేను నిర్వహించారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ సేతు, వైస్ ప్రిన్సిపాల్ నిశ్చిత ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మెమెంటోలు, విద్యాసామగ్రిని అందించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఇరిగేషన్ ఎస్సీ విఠల్ ప్రసాద్, డీఈఈ ప్రతాప్, బీజేపీ జాతీయ నాయకులుచల్లపల్లె నరసింహారెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడో అసిస్టెంట్ మేనేజరు కోటిరెడ్డి, బీజేపీ నాయకులు డాక్టర్ అజ్మతుల్లాఖాన్ పాల్గొన్నారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

పీలేరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం పీలేరులో 'బాస్' శ్రేణులు నిర్వహించాయి. తమ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీవీఎంసీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ భావితరాలు తెలుసుకునే విధంగా ఆమె జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, హరినాథ్, గురవయ్య, హరీశ్, కిశోర్, వీరయ్య పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: సావిత్రిబాయి పూలే వర్ధంతిని సోమవారం బాస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ గేట్‌లోని బాస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ప్రసిద్ధి చెంది స్త్రీ విద్య కోసం పోరాటాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో బాస్ నాయకులు ముత్యామోహన్, రమణ, చాట్లబయ్యన్న, తలారి కృష్ణ, రెడ్డెప్ప, గంగాధర్, శ్రీనివాసులు, క్రాంతి, వెంకటరమణ, రెడ్డప్రసాద్, రాజేష్, తరుణ్ పాల్గొన్నారు.

'దూదేకులకు ఎమ్మెల్సీ ఇవ్వాలి'

పీలేరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోటాలో దూదేకులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని దూదేకుల యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ ప్రచార కార్యదర్శి జి.ఫజులుల్లా అభిప్రాయపడ్డారు. పీలేరులో సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. అంతేకాకుండా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చాలా ఆలస్యమైందని, దూదేకుల నాయకులు అసహనానికి గురవుతున్నారని, వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఇంటర్మీడియట్ పరీక్షల తనిఖీ

నిమ్మనపల్లి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు సోమవారం తనిఖీ చేశారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సెకండియర్ మ్యాస్-2బీ పేపర్‌కు సంబంధించి 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో డీఏపీ కమిటీ సభ్యులు అమరేంద్ర, నరసింహులు, సిట్టింగ్ స్క్వాడ్ శేషమూర్తిలు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీజేపీ కార్యకర్త మృతి

పెద్దతిప్పసముద్రం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): గుండెపోటు కారణంగా ఓ సీనియర్ బీజేపీ కార్యకర్త మృతిచెందిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు, స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలిలా.. కాట్నగల్లు పంచాయతీకి చెందిన చలిమామిడి సుధాకర్‌రెడ్డి (60)కి సోమవారం ఉదయం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబీకులు 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ఆ వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. సుధాకర్‌రెడ్డి గత 20 ఏళ్లుగా బీజేపీలో కొనసాగి పార్టీకి సేవలందించారు. ఆయన మృతికి పలువురు బీజేపీ నాయకులు సంతాపం తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.